

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 14 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 37 పేజీలు : 4 వెల : రూ


## నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక కళాశాల: సీఎం జగన్

### నియోజకవర్గానికొక ఐటీఐ
### నైపుణ్య అభివృద్ధిపై దృష్టి సారించాలి
### సమీక్ష సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి నైపుణ్యాభివృద్ధి కోసం ఒక కళాశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విశాఖపట్నంలో హై ఎండ్ స్కిల్ యూనివర్శిటీని, తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీని పెట్టబోతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో పాఠ్యాంశాల రూపకల్పన, పాఠ్య ప్రణాళిక అనేది హై ఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ, స్కిల్ యూనివర్శిటీలు రూపొందిస్తాయని వెల్లడించారు. కోడింగ్, లాంగ్వేజెస్, రోబోటిక్స్, ఐఓటీలాంటి అంశాల్లో పరిజ్ఞానాన్ని పెంచేలా నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో బోధన, శిక్షణ ఉంటుందని వివరించారు. గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో వర్క్ ఫ్రం హోం కాన్సెప్ట్‌ను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలకు, వర్క్‌ఫ్రం హోంకు మధ్య సినర్జీ ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీనివల్ల మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు లభిస్తాయని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'విశాఖపట్నంలో హై ఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ పనులను వెంటనే మొదలుపెట్టండి. నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన కోర్సుల రూపకల్పన విప్లవాత్మకంగా ఉండాలి. తరగతి గదుల నిర్మాణం వినూత్నంగా ఉండాలి. స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలతో పాటు కొత్తగా నిర్మించనున్న వైద్య కళాశాలల తరగతి గదుల నిర్మాణంలో వినూత్న పద్ధతులు పాటించాలి. ఐటీఐలను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. పాఠ్యాంశాలను అప్‌గ్రేడ్ చేయాలి. ప్రతి ఐటీఐలోనూ నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ లాంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ఆలోచన చేయాలి. దీనివల్ల నైపుణ్యాలు మెరుగుపడతాయి. పదో తరగతిలోపు డ్రాప్ అవుట్ అయిన యువకులకు నైపుణ్యాలను పెంపొందించడం, అభివృద్ధి చేయడంపై దృష్టిపెట్టాలి. కొత్తగా వచ్చే పరిశ్రమలకు మన వద్ద నైపుణ్య అభివృద్ధి శిక్షణ పొందిన వారి డేటాను పంపించాలి. 75శాతం ఉద్యోగాలు స్థానికులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. తాగునీటి ప్లాంట్లు, మోటార్లు, సోలార్ యూనిట్లు.. ఇలా రోజువారీగా మనం చూస్తున్న చాలావరకు అంశాల్లో నిర్వహణ, మరమ్మతుల్లో వారికి నైపుణ్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది' అని తెలిపారు. 'పారిశుద్ధ్యం కోసం వినియోగిస్తున్న పరికరాలను నిర్వహణ, మరమ్మతుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాల్సి ఉంది. నైపుణ్యంలేని మానవ వనరుల కారణంగా కొన్నిచోట్ల మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లు సరిగ్గా నడవడం లేదు. నిర్వహణ కూడా సరిగా ఉండడం లేదు. ఇలా నిత్య జీవితంతో సంబంధం ఉన్న అంశాల్లో నైపుణ్యం ఉన్న మానవ వనరులను అభివృద్ధి చేయాల్సి ఉంది.

ఆంగ్లంలో కూడా పరిజ్ఞానాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలి. కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు, ఆస్పత్రులను నిర్వహణ కోసం నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి' అని సీఎం జగన్ తెలిపారు. 'నియోజకవర్గానికి ఒక ఐటీఐ ఉండేలా చర్యలు తీసుకోవాలి. నియోజకవర్గ స్థాయిలో తప్పనిసరిగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక పారిశ్రామిక శిక్షణా సంస్థ ఏర్పాటవుతుంది. ప్రైవేటు ఐటీఐల్లో కనీస సదుపాయాలపైన కూడా దృష్టిపెట్టాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల ప్రమాణాలపై సర్టిఫికేషన్ చేయించాలి. ప్రతి కళాశాల, ఐటీఐ కూడా నిర్దేశిత ప్రమాణాలను సాధించేలా అడుగు ముందుకేయాలి. ప్రభుత్వ ఐటీఐల్లో అవసరమైన టీచింగ్ స్టాఫ్‌ను పెట్టాలి. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో టీచింగ్ సిబ్బందిపై పరిశీలన చేయాలి. ప్రతినెలా మూడురోజులపాటు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యేలా వారికి కేటాయించాలని ఇది వరకే ఆదేశాలు జారీ చేశాం. ఐటీఐలు, నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలి. శిక్షణ పొందిన వారికి అప్రెంటిస్‌షిప్ వచ్చేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. నిపుణులతో బోధన చేయించేటప్పుడు డిజిటల్ పద్ధతిలో పొందుపర్చాలి. మరింత మందికి శిక్షణ ఇచ్చేందుకు ఆ వీడియోలను వినియోగించుకోవచ్చు' అని సీఎం జగన్ సమావేశంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశానికి ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్, పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ లావణ్య, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూధన్‌రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ బంగార్రాజు తదితరులు హాజరయ్యారు.

## సౌరశక్తి పలకలు, ఇతర ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించాలి: వెంకయ్యనాయుడు




పుదుచ్చేరి : సౌరశక్తి వినియోగానికి అవసరమైన పలకలు, ఇతర ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు (ఎవనిఎజీతిజీష్ర ఔజీతిటబీ) పిలుపునిచ్చారు. ఈ విషయంలో దిగుమతుల మీదే మనం ఆధారపడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాల క్రియాశీలక భాగస్వామ్యం ద్వారా సౌరశక్తి వినియోగంలో ఆత్మనిర్భరత ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. పుదుచ్చేరి పర్యటనలో భాగంగా సోమవారం పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలోని 2.4 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్‌ను వెంకయ్యనాయుడు ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. సౌర, పవన, తక్కువ నీటిని వినియోగించుకునే విద్యుత్ వ్యవస్థలు, పర్యావరణాన్ని కాపాడుకుంటూ భవిష్యత్‌లో ఎదురయ్యే ఇంధన అవసరాలను తీర్చేందుకు ప్రత్యామ్నాయం కాగలవని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. రానున్న కాలంలో పునరుత్పాదక ఇంధన రంగంలో భారతదేశ వృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించటంలో భాగంగా శిక్షణా రంగంలో పెట్టుబడులు పెట్టాలని, శ్రామిక శక్తిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నీటి మీద తేలియాడే, భవనాల పైభాగంలో ఏర్పాటు చేసుకోగల సౌరశక్తి వ్యవస్థల వంటి వాటి మీద దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగసామి, స్పీకర్ ఎంబలమ్ ఆర్ సెల్వమ్, కళాపేట్ శాసనసభ్యులు పీఎంఎల్ కళ్యాణసుందరం, పాండిచ్చేరి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గుర్మీత్ సింగ్, డైరక్టర్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ ఎస్ బాలకృష్ణన్‌తోపాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో శక్తివంతమైన సాధనంగా ప్రజాసంబంధాలు

### ఆంధ్రప్రదేశ్ బిశ్వభూషణ్ హరిచందన్

హైదరాబాద్ సెప్టెంబర్ 13 ప్రజా సంబంధాల నిపుణులకు విస్తృత అవకాశాలు కలిపిస్తూ వారి నైపుణ్యాలను నిరంతరం మెరుగు పరచటంలో భారత ప్రజా సంబంధాల మండలి (పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) చేస్తున్న కృషి ఎంచదగినదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఈ రంగంలో ఉన్నత అవకాశాలు పొందాలనుకునే యువతకు ప్రోత్సాహం అందిస్తూ అనుబంధ రంగాల అవకాశాలను సమన్వయం చేయటం ముదావహమన్నారు. భారత ప్రజా సంబంధాల మండలి తన 50 వ శాఖను విశాఖపట్నంలో ప్రారంభిస్తున్న తరుణంలో శనివారం రాత్రి గౌరవ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ విజయవాడ రాజ్ భవన్ నుండి వెబినార్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఈ రంగంలోని వారికి వారి పని ప్రాంతాలలో ఉన్నత నైతిక ప్రమాణాలను ప్రోత్సహించడం, బనిపుణులు, అభ్యాసకుల మధ్య అనుసంధాన వేదికగా వ్యవహరించటం ద్వారా భారత ప్రజా సంబంధాల మండలి మంచి పనితీరును చూపుతుందన్నారు. 2004 మార్చి 3న ఏర్పడిన ఈ సంస్థ పాన్-ఇండియాగా 42 నగరాలు, పట్టణాలతో పాటు బంగ్లాదేశ్, ఢాకా, శ్రీలంక, దుబాయ్ , నేపాల్‌లలో ఐదు అంతర్జాతీయ చాప్టర్‌లతో వృత్తిపరమైన అభివృద్ధిని మెరుగుపరచడానికి చేస్తున్న కృషి చేస్తుంది అభినందనీయమన్నారు. ఈ వేదిక పరిశ్రమలోని సహచరులతో జ్ఞానాన్ని పంచుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. ప్రజా సంబంధాల నిపుణుల కోసం అంతర్జాతీయ నాలెడ్జ్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందించడంతో పాటు, పబ్లిక్ రిలేషన్స్ , కమ్యూనికేషన్‌లో తాజా పరిణామాలు, ఆలోచనలు, ఉత్తమ అభ్యాసాలపై నిశితంగా చర్చించడానికి దోహదపడుతుందన్నారు. సభ్యులతో పాటు ఔత్సాహికులకు కూడా ఉపయోగపడేలా మంచి పుస్తకాలను ముద్రించటం, విద్యార్థులకు ఈ రంగంలో ప్రత్యేక శిక్షణ అవకాశాలను కలిగించటం దేశీయంగా ఉన్న ప్రజా సంబంధాల నిపుణులకు ఉపయుక్తమన్నారు. ఈ రంగంలో యువత సాధించిన ఉన్నతికి గుర్తుగా కౌటిల్య, చాణక్య అవార్డులు అందించటం వారిని పునరుత్తేజితులను చేస్తుందన్నారు. ప్రజా సంబంధాలు అనేవి పరిస్థితులకు అనుగుణంగా మారుతుంటాయని, అత్యంత శక్తివంతమైన ఈ సాధనాన్ని తక్కువగా అంచనా వేయకూడదని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రజా సంబంధాల విషయంలో జాగ్రత్తగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయగలిగితే అయా సంస్థల విజయానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పిఆర్ సిఐ ఛైర్మన్ ఆర్‌ఎన్ మహాపాత్ర, తూర్పు జోన్ ఛైర్మన్, చీఫ్ మెంటార్ ఎంబి జయరామ్, పిఆర్ సిఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వినయ్ కుమార్, , పిఆర్ సిఐ ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షుడు కెవిఆర్ మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తదుపరి సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తదుపరి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ సమీర్ శర్మ సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా ఈ నెల 30న ప్రస్తుత సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన స్థానంలో సీఎస్‌గా డాక్టర్ సమీర్ శర్మ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళికా, రిసోర్స్ మొబిలైజేషన్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా శర్మ విధులు నిర్వర్తిస్తున్నారు.

## నేడు కృష్ణా, గోదావరి బోర్డుల కీలక సమావేశం

ఢిల్లీ: నేడు ఢిల్లీలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల కీలక సమావేశం జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత రెండు బోర్డుల ఛైర్మన్లతో కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్ భేటీ కానున్నారు. గెజిట్ నోటిఫికేషన్ అమలు, కార్యాచరణపై అమలుపై చర్చ జరపనున్నారు. కృష్ణా, గోదావరి బోర్డుల పరిధిని ఖరారు చేస్తూ జూలై 15న కేంద్ర జల్ శక్తి శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌కు పలు సవరణలు సూచిస్తూ రెండు రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలపై కేంద్రం దృష్టి సారించింది. గెజిట్ నోటిఫికేషన్ అమలు, రెండు రాష్ట్రాల ప్రతిపాదనలపై కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ శుక్రవారం కృష్ణా, గోదావరి బోర్డుల ఛైర్మన్‌లు ఎంపీ సింగ్, చంద్రశేఖర్ అయ్యర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. గెజిట్ నోటిఫికేషన్ అమలు ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలపై చర్చించారు.


## చంద్రబాబు హయాంలో ఏపీ ఫైబర్‌నెట్‌లో అవకతవకలు: గౌతమ్‌రెడ్డి

విజయవాడ: చంద్రబాబు హయాంలో ఏపీ ఫైబర్ నెట్‌లో అవకతవకలు జరిగాయని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బ్లాక్ లిస్ట్‌లో ఉన్న కంపెనీకి టెండర్ కట్టబెట్టారన్నారు. ఏడాది సస్పెన్షన్ ఉన్నా.. రెండు నెలల్లోనే టెండర్ కట్టబెట్టారన్నారు. టెరా సాఫ్ట్‌కు టెండర్ కేటాయించేందుకే కాల పరిమితి పొడిగించారన్నారు. చంద్రబాబు, వేమూరి హరికృష్ణ ప్రసాద్ కలిసే కుట్రకు పాల్పడ్డారని గౌతమ్‌రెడ్డి మండిపడ్డారు. వేమూరి హరికృష్ణ ప్రసాద్‌ను టెరా సాఫ్ట్‌లో రాజీనామా చేయించి ఫైబర్‌నెట్‌లో డైరెక్టర్‌గా తీసుకున్నారన్నారు. టెండర్లలో



అవకతవకలపై అభ్యంతరాలను కూడా పరిశీలించలేదని గౌతమ్‌రెడ్డి ధ్వజమెత్తారు. 19 మందిపై సీఐడీ అనుమానితులుగా కేసులు నమోదు చేసింది. దర్యాప్తు పూర్తయ్యాక మరింత మంది పాత్ర వెలుగులోకి రావొచ్చని గౌతమ్‌రెడ్డి అన్నారు.

## రైతులకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారు: చంద్రబాబు



అమరావతి: సెప్టెంబర్ 14 నుంచి 18 వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జోనల్ వారీగా రైతు కోసం పోరుబాట కార్యక్రమం చేపట్టనున్నట్లు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పంట పొలాలు కౌలుకు చేసుకునే పరిస్థితులు కూడా లేవన్నారు. పెట్టుబడి వ్యయం రెట్టింపు అయిందని, రైతులకు ఇచ్చే సబ్సిడీలు నిలిచిపోయాయని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ మూతపడిందన్నారు. దీంతో వ్యవసాయం సంక్షోభంలో పడిందని చెప్పారు. రైతులకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ రైతుల సగటు రుణభారం దేశంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. అక్బర్ బాషా కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మహమ్మద్ ఫారూఖ్ షుబ్లీ పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జగన్ మైనార్టీలకు చేసిన ద్రోహమన్నారు. మైనార్టీల భూమి కబ్జాకు ప్రయత్నించిన తిరుపాల్ రెడ్డిపై కేసు ఎందుకు పెట్టలేదు? అని ఆయన ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీల పెంపుతో జగన్ రెడ్డి పెనుభారం మోపారని చెప్పారు. ఇప్పటికే 5 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ. 9 వేలకోట్ల భారం వేశారని మండిపడ్డారు. ఆరోసారి మరో రూ. 2,542 కోట్లు పెంచి మొత్తం 11,500 కోట్లు భారాలు మోపారని పేర్కొన్నారు. కమీషన్ల కోసం అధిక రేట్లకు విద్యుత్‌ను కొని.. ఆ భారాలు ప్రజలపై మోపుతున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ ఉత్పత్తిని సరిగా చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వమే మటన్ షాపులు నిర్వహిస్తుందన్న జగన్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్రమంతటా హాస్యాస్పదంగా మారిం దన్నారు.

## గుజరాత్ సీఎంగా భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం

భోపాల్: గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ (59) సోమవారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత రాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, గుజరాత్ 17వ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్‌ను అదృష్టం వరించింది. ఆదివారం సమావేశమైన బీజేపీ శాసనసభా పక్షం ఆయనను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలుండగా, 112 మంది బీజేపీ సభ్యులున్నారు. శాసనసభా పక్ష సమావేశానికి వీరంతా హాజరయ్యారు. తదుపరి సీఎంగా భూపేంద్ర పటేల్ పేరును



శనివారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విజయ్ రూపానీ ప్రతిపాదించారు. ఇందుకు బీజేపీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 2017లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉత్తరప్రదేశ్ ప్రస్తుత గవర్నర్ ఆనందీబెన్ గతంలో ప్రాతినిధ్యం వహించిన ఘట్లోడియా స్థానం నుంచే భూపేంద్ర 2017 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. 2015-2017 మధ్య అహ్మదాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా పనిచేశారు. 2010-2015 మధ్య అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గానూ వ్యవహరించారు.

## మాన్సాస్ సిబ్బందికి జీతాలివ్వమంటే.. నాపై ఓ ఈవో కేసు పెట్టారు: అశోక్‌గజపతి

విశాఖ: ప్రభుత్వాలు అన్ని మతాలను గౌరవించాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డబ్బు ఉండి కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మాన్సాన్ సిబ్బందికి జీతాలివ్వమంటే తనపై ఓ ఈవో కేసు పెట్టారన్నారు. తాను కోర్టుకు వెళ్తే జీతాలు ఇవ్వమన్నారు..కానీ ఈవోపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. భూ అక్రమాలపై సర్వేలతో సహా ఇవ్వమని అడిగానని..



కానీ ఇవ్వలేదని చెప్పారు. తనపై ఓ సీక్రెట్ రీసెర్చ్ జరుగుతోందన్నారు. వాహన మిత్ర కార్యక్రమానికి దేవాదాయ నిధులు వాడటమేంటని అశోక్‌గజపతి ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. 150కి పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. రామతీర్థం ఘటనపై యాక్షన్ తీసుకోకుండా రాజకీయం చేశారని మండిపడ్డారు. తాను కెమెరాలు పెట్టలేదని పదవి నుంచి తొలగించారన్నారు. దేవాలయాలు డబ్బులు ప్రభుత్వం తీసుకుని.. తనను పెట్టమంటే ఏం న్యాయమని ప్రశ్నించారు.

# సంపాదకీయం

మంగళవారం 14 సెప్టెంబరు 2021

## అతి పెద్ద శక్తివంతంగా భారత్

జర్మనీకి చెందిన ఓ కంపెనీ సైన్యం పరిమాణం పరంగా టాప్ 10 దేశాల జాబితాను విడుదల చేసింది. ఇందులో చైనా మొదటి స్థానంలో ఉండగా, బ్రిటన్ గురించి ఆందోళన వ్యక్తం చేసింది. మరి సదరు కంపెనీ ఆందోళనలకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..ప్రపంచవ్యాప్తంగా తన ప్రాబల్యాన్ని పెంచుకోవడంలో భాగంగా చైనా తన సైనిక శక్తిని ఊహించని రీతిలో పెంచుతోంది. ఇటీవలికాలంలో ఈ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే.. జర్మనీకి చెందిన డేటాబేస్ కంపెనీ స్టాటికా ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక సిబ్బంది ఉన్న దేశాల జాబితాను విడుదల చేసింది. ఇందులో చైనా మొదటి స్థానంలో ఉంది (చైనీస్ ఆర్మీ). పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఆఫ్ చైనా ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యం అని నివేదికలో పేర్కొంది. చైనా తన సైనిక సిబ్బందిని ఐదు శాఖలుగా విభజించింది. వీటిలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, రాకెట్ ఫోర్స్ మరియు స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ (ప్రపంచంలో అతిపెద్ద ఆర్మీ) ఉన్నాయి. 2021 సంవత్సరంలో, చైనీస్ ఆర్మీలో చేరిన మొత్తం సిబ్బంది సంఖ్య 21,85,000. చైనీయులు అత్యంత చురుకైన సైనిక సిబ్బందిని కలిగి ఉన్నారు.ప్రపంచంలో చైనా తర్వాత భారతదేశం రెండవ అతిపెద్ద సైన్యాన్ని కలిగి ఉంది. భారతదేశంలో క్రియాశీల సైనిక సిబ్బంది సంఖ్య 14,45,000. ఇందులో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ సిబ్బంది ఉన్నారు. ప్రపంచంలో అతి పెద్ద పారామిలిటరీ ఫోర్స్ కూడా భారతదేశంలోనే ఉంది. వీటిలో ఎన్ఎస్జీ, ఎస్పీజీ, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్, సెంట్రల్ ఇండస్ట్రియల్ పోలీస్ బస్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ మరియు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఉన్నాయి. సైన్యం పరిమాణం పరంగా అమెరికా మూడవ స్థానంలో ఉంది అమెరికన్ ఆర్మీ. ఇక్కడ అన్ని శాఖలలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య 14,00,000. టాప్ 10 దేశాల గురించి మాట్లాడినట్లయితే.. చైనా, ఇండియా, అమెరికా తరువాత ఉత్తర కొరియా నాల్గవ స్థానంలో, రష్యా ఐదవ స్థానంలో, పాకిస్తాన్ ఆరవ స్థానంలో, దక్షిణ కొరియా ఏడవ స్థానంలో, ఇరాన్ ఎనిమిదవ స్థానంలో, వియత్నాం తొమ్మిదవ స్థానంలో, సౌదీ అరేబియా పదో స్థానంలో ఉన్నాయి. బంగ్లాదేశ్ 2,04,000 సైనిక సిబ్బందితో జాబితాలో అట్టడుగున ఉంది. పాకిస్తాన్ సైనిక సిబ్బంది సంఖ్య 6,54,000. ఇందులో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ సిబ్బంది ఉన్నారు. పాకిస్తాన్ మొత్తం సైనిక సిబ్బంది భారతదేశంలో (పాకిస్తాన్ ఆర్మీ పొజిషన్) సగం కంటే తక్కువ. అంటే, భారతదేశంతో పోలిస్తే పాకిస్తాన్ సైన్యం పరిమాణం చాలా తక్కువ. ఇక ఈ జాబితాలో, బ్రిటన్ గురించి ఆందోళనలు వ్యక్తం చేయడం జరిగింది. ఈజిప్ట్, మయన్మార్, టర్కీ వంటి దేశాల కంటే కూడా బ్రిటన్ అతి చిన్న సైన్యాన్ని కలిగి ఉంది. ఏప్రిల్ 2021 నాటికి బ్రిటన్ సాయుధ దళాలలో 1,59,000 మంది సిబ్బంది ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అదే సమయంలో, ఫ్రెంచ్ సైన్యం బ్రిటన్ కంటే పెద్దదిగా ఉంది. 2021 గణాంకాల ప్రకారం, ఫ్రెంచ్ సైన్యంలో క్రియాశీల సైనిక సిబ్బంది సంఖ్య 2,70,000.రత సైన్యం అమ్ముల పొదిలో మరో కొత్త అస్త్రం చేరనుంది. దేశీయంగా రూపొందించి, అభివృద్ధి చేసిన మల్టీ-మోడ్ హ్యాండ్ గ్రెనేడ్స్ ను ఆర్మీ ఉపయోగించనుంది. వీటి కోసం నాగ్‌పూర్‌కు చెందిన ఒక ప్రైవేట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు రక్షణ శాఖ గురువారం ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా రూ.400 కోట్లకు 10 లక్షల యూనిట్ల ఎంఎంజీహెచ్ లను ఆర్డర్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇండియన్ ఆర్మీ ప్రస్తుతం రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అభివృద్ధి చేసిన వింటేజ్ 'మిల్స్ బాంబ్' రకం 36ఓ హ్యాండ్ గ్రెనేడ్‌లను ఉపయోగిస్తోంది. వీటి స్థానంలో సరికొత్త, అత్యాధునిక హ్యాండ్ గ్రెనేడ్‌లను రక్షణ శాఖ ఆర్మీకి కేటాయించనుంది. ఈ నేపథ్యంలో ఎంఎంజీహెచ్ ప్రత్యేకతలేంటి, ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న బాంబుల కంటే వీటికి ఎందుకు ప్రాధాన్యం దక్కిందనే వివరాలు తెలుసుకుందాం. 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా మిలటరీ దళాలు ఫ్రాగ్మెంటేషన్ గ్రెనేడ్‌లను ఉపయోగించడం ప్రారంభించాయి. వాటి కేసింగ్‌లను.. పేలుడు తరువాత మరింత హాని కలిగించేందుకు చిన్న చిన్న ముక్కలుగా విడిపోయేలా రూపొందించారు. ఇవి పైనాపిల్ ఆకారంలో ఉండేవి. బయటి విభాగాలు, పొడవైన కమ్మీలు కేసింగ్ విచ్ఛిన్నానికి సహాయపడేలా వీటిని రూపొందించారు. ఆ తరువాత కాలంలో మరింత మెరుగైన డిజైన్లలో, పొడవైన కమ్మీలు, విభాగాలతో వీటిని అప్‌గ్రేడ్ చేశారు. పైనాపిల్ వంటి డిజైన్‌ను కూడా మంచి పట్టు కల్పించేలా మార్చేశారు. భారత సైన్యం చాలా సంవత్సరాలుగా పాతకాలపు 36ఓ హ్యాండ్ గ్రెనేడ్‌లను ఉపయోగిస్తోంది. ఈ నంబర్‌ను 'మిల్స్ బాంబ్' వేరియంట్‌కు గుర్తుగా భావిస్తారు. బ్రిటిష్ మూలాలు ఉండే ఈ గ్రెనేడ్‌లు పైనాపిల్ ఆకారంలో ఉంటాయి. వీటిని రైఫిల్ నుంచి కూడా కాల్చవచ్చు. భారత సాయుధ దళాల కోసం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ 36ఓ గ్రెనేడ్‌లను తయారుచేస్తోంది. అభివృద్ధి చేసిన డీఆర్డీవో లోని టెర్మినల్ బాలిస్టిక్ రీసెర్చ్ లాబొరేటరీ ఈ కొత్త గ్రెనేడ్‌లకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'నేచురల్ ఫ్రాగ్మెంటేషన్ రకానికి చెందిన గ్రెనేడ్‌లను పదాతిదళాలు ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాయి. ఇండియన్ ఆర్మీ ఇప్పటికీ 36ఓ గ్రెనేడ్‌లనే ఉపయోగిస్తుంది. ఇందులో ఉండే కొన్ని సమస్యలు, అసమాన ఫ్రాగ్మెంటేషన్ (శకలాలు) నమూనా వంటివి.. గ్రెనేడ్లను విసిరేవారికి కూడా ప్రమాదకరంగా మారవచ్చు. ఈ లోపాలను అధిగమించడానికి మల్టీ-మోడ్ గ్రెనేడ్‌లను అభివృద్ధి చేశాం. వీటి తయారీలో తేలికపాటి స్థూపాకార స్టీల్ ఫ్రాగ్మెంట్స్‌ను ఉపయోగించాం' అని టీబీఆర్ఎల్ ప్రకటించింది. అవసరాల కోసం ఉపయోగించవచ్చు. భారతదేశంలో ఇప్పటి వరకు భద్రతా దళాలు ఉపయోగిస్తున్న గ్రెనేడ్‌లు ప్రధానంగా డిఫెన్సివ్ మోడ్ గ్రెనేడ్‌లు. సైనికులు ఏదైనా షెల్టర్‌లో లేదా మూసివేసిన నిర్మాణాల్లో ఉన్నప్పుడు మాత్రమే వీటిని విసరడానికి వీలుంటుంది. టార్గెట్ ఓపెన్ ఏరియాలో ఉన్నప్పుడు మాత్రమే వాటిని విసిరేసి, శకలాల విచ్ఛిన్నం ద్వారా అవతలి వారికి హాని తలపెట్టవచ్చు. అయితే అఫెన్సివ్ గ్రెనేడ్లు ఇలా విచ్ఛిన్నం కావు. వీటిని విసిరిన వారు సురక్షితంగా ఉంటారు. దీంతోపాటు గ్రెనేడ్ పేలిన తరువాత టార్గెట్‌కు తీవ్రమైన హాని కలిగిస్తుంది. డిఫెన్సివ్ మోడ్ గ్రెనేడ్.. ఒక ఫ్రాగ్మెంటింగ్ స్లీవ్‌తో, 10 మీటర్ల వ్యాసార్థం సామర్థ్యాన్ని కలిగి ఉంది. అఫెన్సివ్ గ్రెనేడ్ మాత్రం స్లీవ్ లేకుండా ఉంటుంది. దీన్ని ప్రధానంగా పేలుడు కోసం, టార్గెట్ స్పృహతప్పి పడిపోయేందుకు ఉపయోగించవచ్చు. ఇది పేలిన ప్రదేశం నుంచి 5 మీటర్ల రేడియస్ వరకు తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది.

# చదువులకు టెక్నాలజీతో సమస్యలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)కరోనా ప్రభావం విద్యా రంగంపై తీవ్రంగానే పడింది. ఈ నేపథ్యంలో విద్యా సంస్థలు డిజిటల్ విధానానికి ప్రాధాన్యమి స్తున్నాయి. ఉన్నత విద్య నుంచి ప్రాథమిక విద్య వరకు ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే చా లా మంది విద్యార్థులకు ఈ విధానం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. సాంకేతిక సమస్యలు, విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు ప్రధాన సమస్యలుగా ప్రస్తావించవచ్చు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆన్‌లైన్ విద్యా విధానం కొనసాగుతోంది. జవహల్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం తప్పనిసరిగా డిజిటల్ పద్ధతిలో పాఠాలు కొనసాగించాలని స్పష్టం చేసింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, అఫి లియేషన్ కళాశాలల్లో, రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో, ప్రాథమిక విద్యలో ప్రైవేట్ పాఠశాలు డిజిటల్ వేదికగా ఆన్‌లైన్ తరగతులు కొనసాగిస్తున్నాయి. ఉన్నత విద్యలో సెమిస్టర్‌లో 100 నుంచి 120 మధ్య తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో 2020?21 విద్యా సంవత్సరం గాడిలో పెట్టాలంటే డిజిటల్ విద్యా విధానం తప్పనిసరి అని అధికారులు విశ్లేషిస్తున్నారు. మరో పక్క ఈ విధానంలో అధ్యాపకుల ఇళ్ల నుంచి పాఠాలు చెప్పవచ్చు. ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వంటి సంస్థల్లో బోధన సిబ్బంది వర్సిటీలకు రావటం లేదు. కోవిడ్ భయం అన్న కారణంతో వీరు వర్సిటీ ముఖం చూడటం లేదు. దీంతో ఇళ్ల నుంచి పాఠాలు చెబుతున్నారు. అయితే ఆన్‌లైన్ త రగతులు కొందరికే పరిమితం కావటం ప్రధాన సమస్యగా ఉంది. ఆన్‌లైన్ విద్యా విధానంపై నేషనల్ కౌన్సెల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, నేషనల్ కౌన్సెల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ వంటి సంస్థలు సైతం అధ్యయనం చేశాయి. సుమారు 30 శాతం మంది విద్యార్థులు డిజిటల్ విద్య చేరువ కావటం లేదని వీరు విశ్లేషించారు. అయినా విద్యా సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలు లేక గూగుల్ మీటింట్, జూమ్ మీటింగ్ వంటి యాప్‌లు ఆధారంగా డిజిటల్ విద్యా విధానం కొనసాగిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా 4జీ సేవలు విస్తరించలేదు. మరో పక్క పట్టణ ప్రాంతాలకు ఐదు కిలోమీటర్లు పరిధి దాటి సైతం నెట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. ప్రధానంగా నెట్ విషయంలో విద్యార్థులు ఎక్కువగా జియో, ఎయిర్‌టెల్ వంటి వాటిపై ఆధారపడుతున్నారు. నెట్‌వర్క్ సమస్యలు ఉన్న గ్రామాల్లో తరగతులు అటకెక్కుతున్నాయి. మరో పక్క డిజిటల్ విద్యా విధానంలో ఆన్‌లైన్ తరగతులు వినాలంటే ల్యాప్‌టాప్, కంప్యూటర్, ట్యాబ్, ఆండ్రాయిడ్, స్మార్ట్ ఫోన్ వంటివి ఉండాలి. చాలా మంది విద్యార్థులు సమకూర్చుకోలేకపోతున్నారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోవటం ప్రధాన సమస్య. వీరికోసం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# అక్కరకు వస్తున్న ఈ ఫిష్ యాప్



కాకినాడ, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో నాణ్యమైన మత్స్య దిగుబడులను, సాగు విస్తీర్ణాన్ని 2025 నాటికి మూడింతలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సాంకేతిక విధానాల అమలు ద్వారా కలగనున్న ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగిస్తూ.. ఆ విధానాల అమలుకు ముఖ్యమైన సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రత్యేక యాప్‌ల రూపకల్పన ద్వారా క్షేత్ర స్థాయిలోని పరిస్థితులన్నింటినీ క్షణాల్లో ప్రభుత్వానికి తెలిసేలా చర్యలు తీసుకుంటోంది. ప్రకృతి వైపరీత్యాలు, ప్రస్తుత కోవిడ్?19 వంటి విపత్తులో ఆక్వా రైతులకు ఈ యాప్‌ల ద్వారా సత్వరం సేవలు అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయ శాఖలోని ఈ?కర్షక్ విధానాన్ని పరిశీలించి మత్స్యశాఖ అధికారులు ఈ?ఫిష్ యాప్‌ను రూపొందించారు. రాష్ట్రంలో దాదాపు 1.95 లక్షల హెక్టార్లలో చేపలు, రొయ్యలు సాగులో ఉన్నాయి. అయితే గ్రామ, మండల, జిల్లాల వారీగా పంటల వివరాలు నేటికీ లేవు. ఇప్పుడు సర్వే నంబర్లు, రైతుల పేర్లు, సాగులోని వివరాలను యాప్ ద్వారా నమోదు చేస్తూ డాష్ బోర్డుకు అనుసంధానం చేస్తున్నారు. తద్వారా నష్టపోయినప్పుడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే అందించవచ్చు. వ్యవసాయ శాఖలోని పొలంబడిని ఆధారంగా చేసుకుని మత్స్య సాగుబడి యాప్‌ను రూపొందించారు. సాగులో మెళకువలు, అధిక దిగుబడుల కోసం మేత వినియోగం తదితర విషయాల్లో రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ప్రతి ఆర్‌బీకేలో మత్స్య సాగుబడిని ఏర్పాటు చేసి, రైతుల సందేహాలు నివృత్తి చేస్తారు. ఐదు హెక్టార్లలోపు చేపలు, రొయ్యలు, ఇతర మత్స్య సంపద చెరువులు ఉన్న రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తారు. సమీపంలోని బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిండానికి చర్యలు తీసుకుంటున్నారు. రైతుల వివరాలు యాప్ ద్వారా నమోదు చేసి డాష్‌బోర్డు ద్వారా మత్స్యశాఖ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. తద్వారా ఆక్వా రైతుల పూర్తి వివరాలు తెలుస్తాయి. దీంతో రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఎస్ఎస్‌బీసీ (స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ)లో ప్రభుత్వానికి వివరించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం రాష్ట్ర మత్స్య సహాయకులకు ఇచ్చిన టెస్ట్ కిట్‌ల ద్వారా చెరువుల్లోని నీటి నాణ్యతను పరిశీలించి రైతులకు సూచనలు ఇవ్వనున్నారు. రొయ్యలు, చేపల మేత, రోగనిరోధక మందుల వినియోగానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఆక్వాల్యాబ్స్‌కు వీటిని అనుసంధానం చేస్తారు.

# బలపడుతున్న బొత్స

విజయనగరం, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణది సుదీర్ఘమైన రాజకీయ అనుభవం. తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన ఆయనకు ఈ మూడు జిల్లాల్లో మంచి పలుకుబడి ఉంది. బొత్స సత్యనారాయణ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఆయన కూడా కీలకమైన మంత్రిత్వ శాఖకు నిర్వహిస్తారు. బొత్సకు ఉన్న సీనియారిటీ, ప్రాంతం, ఇతర నేపథ్యాలు అన్నీ కలసి ఆయనను అయిదేళ్ల మంత్రిగా జగన్ క్యాబినేట్లో ఉంచుతాయని అంటున్నారు. జగన్ మార్కు రాజకీయ సమీకరణలు ఎలా ఉన్నా కూడా బొత్స సత్యనారాయణను మార్చే పరిస్థితి రాదు అని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయనగరం జిల్లాలో చూసుకుంటే బొత్స సత్యనారాయణకు అదే పార్టీలో ప్రత్యర్ధిగా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఉన్నారు. ఆయన మంత్రి పదవి మీద పెద్దాశనే పెట్టుకున్నారు. కోలగట్ల వైసీపీలోకి తొలిగా వచ్చి చేరిన నాయకుడు. ఆయనది మూడు దశాబ్దాల రాజకీయం ఆయన వైఎస్సార్, జగన్ లకు ఇష్టుడు అయినా కూడా రాజకీయంగా అనుకున్న స్థానానికి చేరలేకపోయారు. ఈసారి కూడా మంత్రి పదవి దక్కకపోతే కోలగట్ల రాజకీయం ముగిసినట్లే అంటున్నారు. అయితే లెక్కలు మాత్రం ఆయనకు కుర్చీ అప్పగించేందుకు అనుకూలంగా లేవు అంటున్నారు. ఇక కోలగట్లకు మంత్రి పదవి దక్కదని జగన్ సూచనాప్రాయంగా చెప్పేశారా అన్న టాక్ కూడా ఉంది. ఆయన కుమార్తె, రాజకీయ వారసురాలు అయిన శ్రావణిని విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ చైర్ పర్సన్ గా ఈ మధ్యనే నియమించడం ద్వారా ఇక ఆ కుటుంబానికి న్యాయం చేశామని హై కమాండ్ భావిస్తోందిట. రేపటి రోజున విస్తరణ చేపట్టినా కోలగట్లకు చాన్స్ ఇవ్వలేమని చెప్పడానికే ముందర కాళ్ళకు అలా బంధాలు వేశారని అంటున్నారు. దీంతో బొత్స సత్యనారాయణ వర్గంలో మరింత ధైర్యం పెరిగింది అంటున్నారు. మరో వైపు చూసుకుంటే 2024 ఎన్నికలు వైసీపీకి చాలా ముఖ్యం. అందునా ఉత్తరాంధ్రా జిల్లాల్లో ఎక్కువ సీట్లు మరోసారి గెలుచుకుంటేనే అధికారం దక్కుతుంది. దాంతో బొత్స సత్యనారాయణ లాంటి సీనియర్ అవసరం ఉందని జగన్ భావిస్తున్నారు అంటున్నారు. అదే విధంగా విశాఖను రాజధానిగా చేస్తే సీనియర్ గా బొత్స లాంటి వారు చేదోడు వాదోడుగా ఉండాలి అన్నది కూడా వైసీపీ పెద్దల దూరాలోచనగా కనిపిస్తోందిట. ఏపీలో సామాజిక సమీకరణలు మారుతున్న నేపథ్యంలో తూర్పు కాపుల మద్దతు విశేషంగా ఉన్న బొత్స సత్యనారాయణను జగన్ తప్పించే సాహసం చేయరని కూడా మాట వినిపిస్తోంది.



# కమలంలో టిక్కెట్ల కోసం పోటీ



విశాఖపట్టణం, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)విశాఖ సిటీలో ఏ అసెంబ్లీ సీటు చూసుకున్నా హాట్ ఫేవరేట్ గానే ఉంటుంది. తిప్పి తిప్పి చూస్తే పరిధి అంతా సిటీలోనే ఉంటుంది. పెద్దగా శ్రమ పడి తిరగాల్సింది లేదు. ఇక కార్పోరేషన్ పరిధిలో అసెంబ్లీ సీటు ఉంటుంది కాబట్టి అభివృద్ధి విషయంలో పెద్దగా చూసుకోవాల్సిన అవసరం లేదు. దర్జాకు దర్జా హోదాకు హోదా అన్నీ దక్కుతాయి. అందుకే విశాఖ సిటీ సీట్ల మీద అన్ని పార్టీల పెద్దల కళ్ళూ ఉంటాయి. ఇదిలా ఉంటే బీజేపీలో ఆ ఇద్దరు కీలక నేతల చూపు ఒకే సీటు మీద ఉందన్న వార్తలు ఇప్పుడు విశాఖ రాజకీయాలను హీటెక్కిస్తున్నాయి. మామూలుగానే ఏపీలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసేందుకు తలపండిన నేతలు కూడా సీటు అడిగే పరిస్థితి లేదు. కానీ విశాఖలో ఒకే సీటుకు బీజేపీ నుంచి ఇద్దరు నేతలు పోటీ అంటే ఆశ్చర్యమే మరి. ఆ సీటే విశాఖ నార్త్. దీని కోసం 2014 నుంచి బీజేపీలో ఇద్దరు నేతల మధ్య అంతర్గత యుద్ధమే జరుగుతోంది. ఈసారి కూడా అలాంటి ఫైట్ జరగడం ఖాయమని అంటున్నారు. విశాఖ సీటుని 2014 ఎన్నికల్లో అనూహ్యంగా విష్ణు కుమార్ రాజు దక్కించుకున్నారు. ఆ సీటు మీద మక్కువతో అనేక కార్యక్రమాలు చేపట్టి పోటీకి రెడీ అని చెప్పినా కూడా ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్సీ పీవీఎస్ మాధవ్ ని చివరి నిముషంలో తప్పించారు. దానికి బీజేపీలో తెర వెనక పెద్ద లాబీయింగే నడిచింది. అప్పట్లో బీజేపీలో చేరిన కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి సిఫార్సుతో విష్ణు కుమార్ రాజు ఆ సీటు కొట్టేశారు అంటారు. ఇక ఆ తరువాత అలిగిన మాధవ్ ని బుజ్జగించారు. ఇక దానికి పరిహారంగా అన్నట్లుగా 2017లో ఆయన్ని ఎమ్మెల్సీ చేశారు. దాంతో 2019 ఎన్నికల్లో మరోమారు రాజుకు టికెట్ దక్కింది. అయితే టీడీపీతో పొత్తు లేకపోవడంతో ఆయన ఓడిపోయారు. ఇక 2024 ఎన్నికలు వస్తున్నాయి. ఈసారి కూడా తానే విశాఖ నార్త నుంచి పోటీ చేస్తాను అని రాజు అంటున్నారు. అయితే 2023 నాటికి పీవీఎన్ మాధవ్ ఎమ్మెల్సీ సభ్యత్వం పూర్తి అవుతుంది. దాంతో ఈసారి ఆయన అసలు ఊరుకోరు అంటున్నారు. కచ్చితంగా ఆయన విశాఖ నార్త్ సీటు కోరుకుంటారు అని చెబుతున్నారు. పైగా ఆయన సామాజిక వర్గం ఓట్లు కూడా పెద్ద ఎత్తున అక్కడ వున్నాయని, బీసీ నినాదంతో ఆ సీటుని దక్కించుకుంటారు అని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇక 2024 ఎన్నికలు అంటే బీజేపీకి జనసేనతో పాటు టీడీపీతో కూడా పొత్తు ఉంటుందన్న ప్రచారం ముమ్మరంగా ఉంది. దాంతో విశాఖ నార్త్ లో గెలిచేందుకు అవకాశాలు కొంచం ఎక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. దాంతో ఈ ఇద్దరు నేతల మధ్య పోటీ ఎన్నికల కంటే ముందే మొదలైపోయింది. మరి విశాఖ బీజేపీకే కీలక నాయకులు అయిన ఈ ఇద్దరినీ బుజ్జగించి ఒకరికి టికెట్ ఇవ్వడం అంటే బీజేపీ పెద్దల వల్ల అవుతుందా అన్నదే చూడాలి.

# కదులుతున్న ఫైబర్ గ్రిడ్ డొంక

గుంటూరు, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫైబర్ గ్రిడ్ స్కామ్‌లో తీగ లాగితే డొంక ఎక్కడెక్కడో కదులుతోంది. సీఐడీ విచారణలో కొత్త కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. రూ.321 కోట్ల అక్రమాలు. 19 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు. ఎప్పుడైనా వాళ్లను పిలిచి విచారించే అవకాశముందని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై మరింతగా ఫోకస్ పెంచింది వైసీపీ సర్కార్. ఫైబర్ నెట్ కార్పొరేషన్‌లో జరిగిన కోట్ల రూపాయల అవకతవకలపై కేసు పెట్టింది. సీఐడీ ప్రాథమిక విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలింది. గత ప్రభుత్వంలో ఈ-గవర్నెన్స్ అథారిటీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, టెరా సాఫ్ట్‌తో లింక్స్ ఉన్న వేమూరి హరిప్రసాద్, ఫైబర్ నెట్ అప్పటి ఎండీ కె.సాంబశివరావు, టెరా సాఫ్ట్ కంపెనీ డైరెక్టర్లు, ప్రభుత్వ అధికారులు సహా 19 మందిపై కేసులు నమోదు చేసింది. ఈ ఎఫ్ ఐ ఆర్ ను కోర్టులో సబ్‌మిట్ చేసింది. నిబంధనలను అతిక్రమించి టెరా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి టెండర్లు కట్టబెట్టినట్లు సీఐడీ గుర్తించింది. కంపెనీని బ్లాక్‌లిస్ట్ నుంచి తొలగించి, ఫోర్జరీ పత్రాలు సృష్టించిన తర్వాత టెండర్లు ఫైనల్ చేసినట్లు తేల్చింది. టెక్నికల్ కమిటీలోని నిపుణుల అభ్యంతరాలను పక్కన బెట్టి రూ.330 కోట్ల విలువైన ఫైబర్ నెట్ టెండర్లను కట్టబెట్టారని విచారణలో బయటపడింది. కనీస పరిశీలన లేకుండానే నాసిరకంగా పరికరాల కోసం 120 కోట్ల చెల్లించినట్లు తేలింది. మరోవైపు, చంద్రబాబుకు ఇదంతా తెలిసే జరిగిందన్నారు ఫైబర్ గ్రిడ్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి. ఎవరూ తప్పించుకోలేరని, రాజకీయ నేతల ప్రమేయం బయటకు వస్తుందని వ్యాఖ్యానించారు. పక్కా ప్లాన్ ప్రకారం ఫైబర్ గ్రిడ్ టెండర్లు కట్టబెట్టారన్నది సీఐడీ ప్రాథమిక విచారణలో తేలిన అంశం. దీంతో ఎఫ్ ఐఆర్ లో ఉన్న వారిని పిలిచి విచారించే అవకాశం ఉంది.

# ఆదాల ప్రభాకరరెడ్డి సైలెంట్ అయిపోయారు...

నెల్లూరు, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఆయన ఫుల్లు స్వింగ్ లో ఉండేవారు. ఓటమి పాలయినా అప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవారు. కానీ పార్టీ మారి గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత సైలెంట్ అయ్యారు. ఆయన నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యుడు ఆదాల ప్రభాకర్ రెడ్డి. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఒకనాడు ఒక ఊపు ఊపిన ఆదాల ప్రభాకర్ రెడ్డి నేడు సైలెంట్ కావడానికి కారణమేంటి? ఈ చర్చ ఇప్పుడు పార్టీ వర్గాల్లో జరుగుతుంది. నెల్లూరు జిల్లాలో ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డితో ఎప్పుడూ తలపడేవారు. 2014 ఎన్నికల్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి మేకపాటి రాజమోహన్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో అనేక కాంట్రాక్టులు పొందారు. వందల కోట్ల కాంట్రాక్టులు పొందారు. బాగా తెలివైన ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో చంద్రబాబుపై వత్తిడి తెచ్చి తన బిల్లులను వందకోట్లను మంజూరు చేయించుకున్నారు. అప్పటి వరకూ చంద్రబాబుకు అత్యంత నమ్మకంగా వ్యవహరించారు. చంద్రబాబు నెల్లూరు రూరల్ టిక్కెట్ ను కూడా ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఇచ్చారు. అయితే చివరి నిమిషంలో తనకు టీడీపీ ఇచ్చిన బీఫారంను పక్కన పెట్టేసి వైసీపీ కండువా కప్పుకున్నారు. తన వెన్నంటే నిలచిన మేకపాటి రాజమోహన్ రెడ్డిని పక్కన పెట్టి మరీ జగన్ ఆదాల ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. నెల్లూరులో పది అసెంబ్లీ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన వైసీపీ, ఆదాల గెలుపునకు కూడా కారణమయింది. అయితే గెలిచిన తర్వాత ఆదాల ప్రభాకర్ రెడ్డి అందుబాటులో లేకుండా పోయారు. దీనికి ప్రధానకారణం నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట చెల్లుబాటు కాకపోవడమే. మేకపాటి కుటుంబంతో పాటు ఇక్కడ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హవాయే నడుస్తుండటంతో ఆదాల సైలెంట్ అయ్యారంటున్నారు. దీంతో పాటు కొత్తగా కాంట్రాక్టులు కూడా వచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ఇరిగేషన్ మినిస్టర్ జిల్లాకు చెందిన వారైనా తనను పట్టించుకోవడం లేదు. ఇలా అన్ని రకాలుగా తనను గుర్తించడం లేదని భావించిన ఆదాల ప్రభాకర్ రెడ్డి మౌనమే మేలన్న నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.

# జవహర్ దారెటు..

విజయవాడ, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)క్రమశిక్షణ గల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీలో తమ్ముళ్ళు గాడి తప్పేస్తున్నారు. అధిష్టానానికి ఒక్కో చోటా ఒక్కోలా చుక్కలు చూపించేస్తున్నారు. తాజాగా పశ్చిమగోదావరి జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో కొవ్వూరు నియోజకవర్గం ఒకటి. ఇక్కడ గత ఎన్నికలకు ముందు వరకు టిడిపి బలంగా ఉండేది. మాజీ మంత్రి కె ఎస్ జవహర్ పాతుకుపోయారని ఆ పార్టీ లెక్కేస్తే పార్టీలోని మరోవర్గం ఆయన్ను మార్చకపోతే ఇంతే సంగతులని హెచ్చరించాయి. సరే వారి అభ్యర్ధనను మన్నించి జవహర్ సిట్టింగ్ సీటు ను కృష్ణా జిల్లా తిరువూరు కి మార్చేశారు చంద్రబాబు. పాయకరావు పేట నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలిసిన వంగలపూడి అనిత ను కొవ్వూరు నుంచి రంగంలోకి తెచ్చారు. తిరువురు లో జవహర్ వైసిపి అభ్యర్థి రక్షణ నిధి పై పరాజయం చెందితే కొవ్వూరు లో అనిత ఓడిపోయారు. దాంతో ఇద్దరు ఎవరి నియోజకవర్గాలకు వారు వెనక్కి వచ్చేశారు. ప్రస్తుతం జవహర్ రాజమండ్రి పార్లమెంటరీ పరిధిలో పార్టీకి ఇన్ ఛార్జ్ గా కొనసాగుతున్నారు. అయితే తన నియోజకవర్గానికి తిరిగి వచ్చినా కె ఎస్ జవహర్ వ్యతిరేకవర్గం మాత్రం గతంలోలాగే ఆయన్ను లెక్క చేయడం లేదు. వైసిపి నుంచి ఇక్కడ నుంచి గెలిచిన తానేటి వనిత ను జగన్ మంత్రి గా చేశారు. ఆమె తనదైన శైలిలో ఒకవైపు దూసుకుపోతుంటే జవహర్ రీ ఎంట్రీ ఇచ్చినా పార్టీని గాడిన పెట్టలేక పోతున్నారు. కొవ్వూరు రాజకీయాలను గతంలో శాసించిన కృష్ణ బాబు వంటివారు లేని లోటు టిడిపి అధిష్టానానికి కష్టాలు పెంచింది. తన సొంత నియోజకవర్గంలో పార్టీని గాడిన పెట్టలేకపోతున్న జవహర్ కి పార్లమెంటరీ పరిధి బాధ్యతలు కూడా అప్పగించడం గమనిస్తే సైకిల్ పార్టీలో బలమైన నేతలు లేని లోటు స్పష్టం అవుతుంది. మరి దీన్ని బాబు ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి.

# గుదిబండగా మారుతున్న ఆర్టీసీ

విజయవాడ, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)అసలే అంతంత మాత్రంగా ఉన్న జగన్ ప్రభుత్వానికి ఆర్టీసీ గుదిబండగా మారింది. ఒకవైపు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం లక్షలాది ఆర్టీసీ కుటుంబాల్లో ఆనందం నింపింది. ఆర్టీసీ కార్మికుల జీతాలను ప్రభుత్వమే భరిస్తున్నప్పటికీ నష్టాలు మాత్రం దానిని వదలడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత ఆర్టీసీ కోలుకోలేని నష్టాల్లో కూరుకుపోయింది. ఆర్టీసీ ఎప్పుడూ లాభాల్లో ఉండదు. ప్రజాసేవ కోసం ఏర్పాటు చేసిన ప్రజా రవాణా వ్యవస్థ కావడంతో అప్పుడప్పుడు తప్ప లాభాల బాట పట్టింది అతి తక్కువ సమయాల్లో మాత్రమే. ఏపీఎస్ ఆర్టీసీ కరోనా కారణంగా రోజుకు 12 కోట్లు నష్టపోయిందని అధికారులు లెక్కలు వేశారు. దాదాపు మూడు నెలల పాటు లాక్ డౌన్ కారణంగా వందల కోట్ల నష్టాన్ని ఆర్టీసీ చవిచూడాల్సి వచ్చింది. కరోనా తగ్గిన తర్వాత కూడా ఆర్టీసీలో ప్రయాణించే వారి సంఖ్య తక్కువగా ఉందని చెబుతున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఆక్యుపెన్సీ రేటు పెరగకపోవడం అధికారుల్లో ఆందోళన కల్గిస్తుంది. ఇప్పటికే బ్యాంకుల నుంచి అప్పులు తీసుకువచ్చి సంస్థను నడుపుతున్నారు.

# ముందుకు సాగని బందరు పోర్టు

విజయవాడ, సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)కృష్ణా జిల్లా సమగ్రాభివృద్ధికి దోహదపడే బందరుపోర్టు నిర్మాణం కోసం జిల్లా ప్రజలు సుదీర్ఘకాలం అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే తాము అధికారంలోకి వస్తే ఆరునెల్లోనే బందరు పోర్టు నిర్మాణం చేపడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పాటై ఇప్పటికి రెండేళ్లయినా ఆ దిశగా అడుగులుపడలేదు. టెండర్ దశ దాటలేదు. దీంతో పోర్టు నిర్మాణంపై గత ప్రభుత్వాలులాగానే వైసిపి ప్రభుత్వం మాటల గారడీ చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా ప్రజల చిరకాల వాంఛ, పారిశ్రామిక పురోగతికి దోహదపడే మచిలీపట్నం పోర్టు నిర్మాణంలో తీవ్ర తాత్సారం జరుగుతోంది. 2008 లో పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినా ఇప్పటికీ ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉంది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి ఏడున పోర్టు నిర్మాణాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బిఒటి) పద్ధతిలో భాగస్వామ్య సంస్థగా ఉన్న నవయుగ సంస్థ దీని నిర్మాణ పనులకు అవసరమైన భారీ యంత్రాలను తీసుకొచ్చింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2019 ఆగస్టులో నవయుగ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వమే చేపడుతుందని ప్రకటించింది. అనంతరం రైట్స్ సంస్థ మొదటి దశలో పోర్టు నిర్మాణానికి రూ.5,700 కోట్ల అంచనాతో రూపొందించిన నూతన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. రూ.1000 కోట్లు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇచ్చింది. ఇది జరిగి ఐదు నెలలైనా నూతనంగా ఆమోదించిన డిపిఆర్ కు అనుగుణంగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభం కాలేదు. ఎపి మారిటైం బోర్డు టెండర్లు ఆహ్వానించినా మొదటి దశలో జూలై 6వ తేదీనాటికి కాంట్రాక్టర్లెవరూ టెండరు దాఖలుకు ముందుకు రాలేదు. దీంతో కాంట్రాక్టు నిబంధనల్లో మార్పులు చేసి తిరిగి ఆహ్వానించారు. ఏళ్ల గడుస్తున్నా ఇప్పటికీ కాంట్రాక్టు ఒప్పందం పూర్తి కాలేదు.పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.150 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో రైల్వేమార్గం, జాతీయ రహదారులతో పోర్టు కనెక్టివిటీ అవసరమైన భూములు సేకరించాల్సి ఉంది. అయితే ఇప్పటికీ ఈ నిధులు విడుదల కాలేదు. రైలు, రోడ్డు మార్గాల కనెక్టివిటీ అవసరమైన భూ సేకరణ నిలిచిపోయింది.2008 ఏప్రిల్ 23 న బందరు పోర్టు నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. సముద్ర ముఖ ద్వారానికి దగ్గరలో ఉన్న 6,262 ఎకరాల ప్రభుత్వ భూమిలో పోర్టు నిర్మిస్తామని, రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలో మైటాస్ మాతృసంస్థ సత్యం కంప్యూటర్స్ ఆర్థిక లావాదేవీల్లో పీకల్లోతు కూరుకుపోయింది. దీని ఫలితంగా మైటాస్ సంస్థ బాధ్యతల నుంచి వైదొలిగింది. తదుపరి నిర్మాణ బాధ్యతలను నవయుగ కంపెనీ భుజాన వేసుకుంది. అప్పటి నుంచి భూముల విషయంలో నాటకీయ పరిణామాలు తెరపైకి వచ్చాయి. ఆ తర్వాత 2012 మే 2 న ప్రజాపథంలో భాగంగా మచిలీపట్నం వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గతంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని, పోర్టు కోసం 4,800 ఎకరాలు, పోర్టుల శాఖకు 524 ఎకరాలు కలిపి 5,324 ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రకటించారు. భూసేకరణకు సంబంధించిన జిఒ 11ను ప్రజల సమక్షంలోనే వేదికపైనే అప్పటి కలెక్టర్‌కు అందజేశారు. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరగడం, ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం జరిగిపోయాయి. ఐదేళ్లపాటు పట్టించుకోకుండా ఎన్నికలకు మరో నెలరోజులు సమయం ఉన్న సమయంలో చంద్రబాబు పోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చింది. అయితే రెండేళ్లవుతున్నా బందరు పోర్టు నిర్మాణంపై నీలినీడలు తొలగిపోలేదు. పోర్టు కల సాకారమవ్వాలంటే ఇంకెంతకాలం వేచిచూడాలన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది.

## భారీ మొత్తంలో చేపలు మృత్యువాత

విశాఖపట్నం సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్) విశాఖ పరవాడ మండలం పరవాడ గ్రామం పెద్దచెరువులో ఫార్మా వ్యర్ధ విషపూరిత రసాయనాలు కలవడం వలన పెద్ద మొత్తంలో చేపలు మృత్యువాత పడటం వలన చేరువులో చేపల పెంపకందారులు లబోదిబోమంటున్నారు. పరవాడలో భూగర్భ జలాలు మొత్తం ఫార్మా వ్యర్థాలతో కలుషితమవుతున్నాయి అని గతంలో కూడా ఇదే మాదిరిగా ఫార్మా వ్యర్థాలు వలన చేపలు మృతి చెందడంతో ,ఆయుకట్టుదారులు పెద్దచెరువు దగ్గర తొమ్మిదిరోజులు నిరసన దీక్ష నిర్వహించారు. .అధికారపార్టీ నాయకులు రైతులకు మద్దతు పలికి తూతూమంత్రంగా మారారని వారు విమర్శిస్తున్నారు. వారంతా ఫార్మా యాజమాన్యాలను రప్పించి చెరువుల సుందరీకరణకు , రైతులకు నష్టపరిహారం వంటి మోసపూరిత హామీలు ఇప్పించి దీక్ష విరమింపజేసారు. కాని నాటి నుంచి నేటి వరకు రైతులకు ఎటువంటి నష్ట పరిహారం అందలేదు కదా, పెద్ద చెరువు, ఊర చెరువుల సుందరీకరణ జరగనులేదని రైతులు మండిపడుతున్నారు. ఫార్మా యాజమాన్యాల నిర్లక్ష్యధోరణి రైతులపాలిట శాపంగా మారుతున్నాయి.అధికారపార్టీ నాయకుల అసమర్ధత ఫార్మా యాజమాన్యాలకు వరంగా మారాయి. ఇప్పటికే లక్షలో నష్టాలు వచ్చి చేపల పెంపకందారులు గగ్గోలు పెడుతున్నారు.ఇప్పటికైనా అధికారపార్టీ నాయకులు ఫార్మా యాజమాన్యాలు ఇచ్చిన మాట ప్రకారం చెరువులోకి ఫార్మా వ్యర్థాలను రాకుండా చేసి చెరువులను సుందరీకరణ,రైతులకు నష్ట పరిహారం ఇప్పించే విదంగా చొరవ చూపాలని పెద్దచెరువు ఆయుకట్టదారులు,ప్రజలు కోరుతున్నారు.

## తప్పిన పెను ప్రమాదం

కర్నూలు సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్) మహానంది మండలం బొల్లవరం గ్రామంలో సోమవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది.గుండా బాల నరసింహులు అనే యువకుడు ఇంట్లో వంట చేసుకోవడానికి గ్యాస్ స్టవ్ వెలిగించి గా మంటలు వ్యాపించి ఇంట్లోని సామాగ్రి కాలిపోయింది అని పేర్కొన్నారుకుటుంబ సభ్యులు వైద్యం కోసం నంద్యాలకు వెళ్లారని పేర్కొన్నారు గ్యాస్ సిలిండర్ పే లకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అని బాధితుల తోపాటు కాలనీవాసులు పేర్కొన్నారు.ప్రమాదాన్ని గుర్తించిన కాలనీవాసులు బాధితుల్ని ఇంట్లో నుండి బయటికి తీసుకుని వచ్చారు ఇంటికి విద్యుత్ సరఫరా ను తొలగించారు దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు

## రెండు ముక్కలయిన ట్యాంకర్

నెల్లూరు సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లా సంగం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయిన సిమెంట్ ట్యాంకర్ రెండుగా ముక్కలయింది. బైక్ ను గమనించిన డ్రైవర్ ట్యాంకర్ ను ఒక్కసారిగా పక్కకు తిప్పాడు. దాంతో ట్యాంకర్ వాహనం రెండు భాగాలుగా విడిపోయింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ద్విచక్రవాహనదారుడు తప్పించుకున్నారు. కాకపోతే ప్రమాద దృశ్యం చాలా తీవ్రంగా ఉంది. ..

## ఎపి ఆశ వర్కర్స్ భారీ ధర్నా

విశాఖపట్నం సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)ఆశాలను సచివాలయలకు బదలాయింపు ఆపాలని సంక్షేమ పథకాలు అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం విశాఖలో మహా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షురాలు .కె. వరలక్ష్మి మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఆశ వర్కర్లు చాలా ఇబంధులు ఎదుర్కుంటున్నారు అని అర్బన్ ప్రాంతాల్లో 1000 నుండి 1200 జనాభాకు ఒక ఆశ వర్కర్ పనిచేయాల్సి ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణ ప్రాంతాల్లో 2500 నుండి 8000 జనాభాకు ఒక ఆశ వర్కర్ పనిచేయడం చాలా ఇభంది అవుతుంది అని పనిచేయని పక్షంలో ప్రజల నుండి అధికారుల నుంచి వతిడులకు గురవుతునట్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఆశ వర్కర్లు గౌరవేతనంతో పనిచేస్తున్నారు అని వీరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కోత పెడుతున్నట్లు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించి ఆశ వర్కర్లలను పర్మినెంట్ చెయ్యాలి అని సచివాలయలకు ఆశ వర్కర్ల బదలాయింపు వెంటనే ఆపాలి అని విధి నిర్వహణలో భాగంగా రక్షణ పరికరాలు అందించాలి అని రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ఇన్సూరెన్స్ కోవిడ్ తో చనిపోయిన ఆశ వర్కర్లకు యాబై లక్షలు నగదు తో పాటు వారి కుటుంభంలో ఒకరికి ఆశ వర్కర్ గ ఉ ద్యగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇకార్యక్రమంలో కార్యదర్శి. వి.సత్యవతి.శాంతి,పి.పద్మ,వి.మేరీ.యెస్.అరుణ మరియు జిలలోని ఆశ వర్కర్లు బారిగా పాల్గొన్నారు.

### మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న గుంటగన్నెల సర్పంచ్


విశాఖపట్నం డుంబ్రిగూడ మండల కేంద్రంలో గల జామ్ గూడా గ్రామంలో తేడా బా రీకి రామారావు మరణించగా ఆయన కుటుంబాలకు 50 కేజీ బియ్యం బస్తా మరియు రూ వేయి రూపాయలు నగదును సర్పంచ్ చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి పేద కుటుంబానికి నా వంతు సాయంగా అందించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు ఇప్పటివరకు పంచాయతీలో 13 కుటుంబాలకు సాయం అందించడం జరిగింది ఈ రోజుల్లో 14వ కుటుంబాన్ని అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి కుటుంబానికి ఆదుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు వంతల కామేశ్వరరావు మాజీ సర్పంచ్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

### టిడిపి నాయకులు గౌరు వెంకటరెడ్డి

నందికొట్కూరు. సెప్టంబర్ 13ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాలు, అన్యాయాలను ఎండగట్టేందుకు తెలుగు దేశం పార్టీ సిద్ధమైంది. దీనిలో భాగంగా నేటి నుంచి 18వ తేదీ వరకు 'రైతు కోసం తెలుగుదేశం' పేరుతో ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిందని ఇందులో భాగంగా 14న నందికొట్కూరు నియోజకవర్గం కేంద్రము లో చేపట్టనున్న రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని పార్టీ నంద్యాల పార్లమెంటు అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల పార్టీ సమన్వయ కర్తలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. మద్దతు ధర లేదు, పెట్టుబడులు కోల్పోయి, అప్పులపాలైన రైతుల సమస్యలు, పంటల బీమా సకాలంలో చెల్లించకపోవడంతో నష్టం, వరస విపత్తుల్లో పైసా పరిహారం అందించకపోవడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం, గిట్టుబాటు ధరలు, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకపోవడం వంటి చర్యలకు వ్యతిరకంగా ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.వైసిపి పాలనలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందని విమర్శించారు. జగన్ రైతులకు చేస్తున్న మోసం, అన్యాయాన్ని ప్రజల్లో ఎండగడతామని అన్నారు.వైసీపీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు.ధరల స్థిరీకరణ నిధికి రూ,500కోట్లు కేటాయించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీ విస్మరించారని, రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మూతపడిందని తీవ్రంగా స్పందించారు. ధాన్యం కొనుగోళ్లలో దళారులు చేరి చివరకు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మండిపడ్డారు.మిడుతూరు మండలము అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తు ల పేరిట నీటిని తోడేశారని, నీరు లేక వెలవెల పోయిందని, అయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కరోనా కాలం లో మృతి చెందిన కుటుంబాలకు రూ, 10 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్రోల్,డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు భారంగా మారాయన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ప్రాత కోట సర్పంచ్ శేషమ్మ, మండల టిడిపి కన్వీనర్ లు పలుచాని మహేష్ రెడ్డి,ఓబుల్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్, గిరీష్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మూర్తు జావళి, టిడిపి పట్టణ నాయకులు మద్దిలేటి, కళాకార్ , వేణు, జయసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా మూడో వేవ్‌కు అవకాశాలు చాలా తక్కువ.. కానీ



న్యూఢిల్లీ : కరోనా మొదటి, రెండో వేవ్‌తో అతలాకుతలమైన దేశం.. మూడో వేవ్‌తో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్న విషయం విదితమే. కానీ కరోనా మూడో వేవ్‌కు అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రమణ్ గంగాఖేద్కర్ తెలిపారు. అయినప్పటికీ పిల్లలను ఇప్పుడే స్కూళ్లకు పంపొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.ఒక వేళ మూడో వేవ్ వచ్చినా, ఫస్ట్, సెకండ్ వేవ్ మాదిరి ప్రభావం ఉండకపోవచ్చు అని డాక్టర్ రమణ్ స్పష్టం చేశారు. అయితే కొవిడ్ -19 వల్ల పిల్లల్లో దీర్ఘకాలిక సైడ్ ఎఫెక్ట్స్ కు అవకాశం ఉన్నట్లు తాజా అధ్యయనాల్లో తేలింది. కాబట్టి ఇప్పుడే స్కూళ్లు తెరవకపోవడం మంచిదన్నారు. ఒక వేళ పాఠశాలలు ప్రారంభించాలనుకుంటే వికేంద్రీకృత విధానం పాటించాలన్నారు. ఆ ఏరియాల్లో నమోదు అవుతున్న కేసులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇన్ ఫ్లుయెంజా వైరస్ మాదిరిగానే కొవిడ్ 19 అంతమయ్యే అవకాశం ఉందని డాక్టర్ రమణ్ పేర్కొన్నారు. టీకా వేయించుకోవడంతో కొవిడ్ బారి నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. నాలుగో సేరో సర్వే ప్రకారం.. మూడింట రెండు వంతుల మందిలో యాంటీబాడీస్ అభివృద్ధి చెందినట్లు తేలింది.పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండటం వల్లే కొవిడ్ ను తట్టుకోగలుగుతున్నారు అని డాక్టర్ రమణ్ చెప్పారు. చిన్నారులకు కరోనా సోకినప్పటికీ వారిలో ఎలాంటి దుష్ప్రభావాలు లేవు. అయినప్పటికీ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. అదే కొవిడ్ సోకిన పెద్దవారిలో అయితే.. వారి శరీరంలోని ప్రతి అవయవంపై ప్రభావం పడింది. డయాబెటిస్, ఒబెసిటీ, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్రలేమి వంటి సమస్యలకు దారి తీశాయి. పిల్లల ఆరోగ్యం అనేది చాలా సున్నితమైన అంశం. ఎడ్యుకేషన్ కూడా ముఖ్యమైన విషయం. ఇటు పిల్లల ఆరోగ్యం, అటు విద్యను సమతుల్యం చేసే విధంగా పాఠశాలల నిర్వహణ ఉండాలని డాక్టర్ రమణ్ పేర్కొన్నారు.

## శ్రీవారి సప్తగిరులకు సూచికగా ఏడు బ్రాండ్లతో భక్తులకు అందుబాటులో అగరబత్తులు

- వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంతో డ్రై ఫ్లవర్ టెక్నాలజిపై ఎంఓయు
- మల్టీ కలర్ లో సప్తగిరి మాస పత్రిక పునః విడుదల
- టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

తిరుపతి, సెప్టెంబర్ 13, తిరుపతి శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణశాలలో అగరబత్తుల తయారీ కేంద్రాన్ని సోమవారం టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, తిరుపతి యం.ఎల్.ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, అదనపు ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంతో డ్రై ఫ్లవర్ టెక్నాలజిపై ఎంఓయు కుదుర్చుకున్నారు. మల్టీ కలర్ తో ఆకర్షణీయంగా రూపొందించిన సప్తగిరి మాస పత్రికను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ టిటిడి ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల కైంకర్యాలకు ఉపయోగించిన పుష్పాలతో సప్తగిరులకు సూచికగా ఏడు బ్రాండ్లతో పరిమళభరితమైన అగరబత్తులు తయారు చేసి సోమవారం నుండి భక్తులకు అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు చెప్పారు. టిటిడి ఆలయాల్లో పూజలు, అలంకరణలకు వినియోగించే పుష్పాలు వృథా కాకుడదని అగరబత్తుల తయారీని ప్రారంభించామన్నారు. స్వామివారిపై ఉన్న భక్తితో బెంగుళూరుకు చెందిన దర్శన్ ఇంటర్నేషనల్ సంస్థ స్వంత ఖర్చులతో యంత్రాలు ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించుకుని అగరబత్తులు తయారు చేసి టీటీడీ కి అందిస్తోందన్నారు.
ఎస్వీ గోశాలలోని ప్లాంట్‌లో 10 యంత్రాల ద్వారా రోజుకు 3.50 లక్షల అగరబత్తుల తయారీ జరుగు తోందన్నారు. టిటిడి ఎలాంటి లాభాపేక్ష లేకుండా అగరబత్తులు విక్రయిస్తుందన్నారు. ఇందులో అభయహస్త, తందనాన, దివ్యపాద, ఆకృష్టి, తుష్టి, దివ్యసృష్టి, దివ్యదృష్టి బ్రాండ్లు నేటి నుంచి తిరుమల లడ్డూ కౌంటర్ల వద్ద, త్వరలో తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో విక్రయించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో వినియోగించే పుష్పాలను అగరబత్తుల తయారీలో వినియోగించడం లేదని ఛైర్మన్ వివరించారు.
డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంతో డ్రై ఫ్లవర్ టెక్నాలజిపై ఎంఓయు
టిటిడి ఆలయాల్లో వినియోగించిన పూలతో స్వామి, అమ్మవార్ల ఫోటోలు తయారు చేయడానికి డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తిరుపతిలోని ఆ విశ్వవిద్యాలయంకు చెందిన సిట్రాస్ రిసెర్చ్ స్టేషన్‌లో మహిళలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.83 లక్షలతో పరికరాలు, శిక్షణకు నిధులు టిటిడి సమకురుస్తుందని, దీనికి బదులుగా స్వామివారి ఫోటోలతో పాటు, క్యాలండర్లు, కీ చైన్లు, పేపర్ వెయిట్లు, రాఖీలు, క్యాలండర్లు, డ్రై ఫ్లవర్ మాలలు తదితరాలు తయారు చేసి టిటిడికి ఇస్తారని చెప్పారు. త్వరలో వీటిని భక్తులకు విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. గోపాల్, టిటిడి జనరల్ విభాగం డెప్యూటీ ఈవో శ్రీ రమణ ప్రసాద్ ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎంఓయు పత్రాలను టిటిడి ఛైర్మన్, ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ మార్చుకున్నారు.మల్టీ కలర్ తో ఆకర్షణీయంగా సప్తగిరి మాస పత్రిక - శ్రీవారి ఆశీస్సులతో టిటిడి ఆర్ష ధర్మ ప్రభోదం కోసం 1949వ సంవత్సరంలో సప్తగిరి పత్రికను బులెటిన్‌గా ప్రారంభించిందని ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. 1970వ సంవత్సరం నుండి తెలుగు, తమిళం, కన్నడ, ఆంగ్లం, హిందీ భాషల్లో, 2014వ సంవత్సరం నుండి సంస్కృత భాషలో ముద్రణ ప్రారంభమైందన్నారు. 2016వ సంవత్సరం నుంచి సప్తగిరిని పూర్తిగా రంగుల్లో పాఠకులకు అందిస్తున్నామన్నారు.ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆధ్యాత్మిక పత్రికల్లో అగ్రగామిగా ఉందన్నారు. సప్తగిరి మాస పత్రిక ఆరు భాషల్లో పునఃప్రారంభమైందని, ఇందులో అనేక కొత్త శీర్షికలతో, ధారావాహికలతో పాఠకులకు నిరంతరాయంగా అందుతుందని చెప్పారు. అంతకుముందు అగరబత్తుల తయారీ ప్లాంట్ వద్ద శ్రీవారి చిత్రపటానికి ఛైర్మన్, ఎమ్మెల్యే, ఈవో, అదనపు ఈవోలు పూజలు నిర్వహించి ప్లాంట్‌ను ప్రారంభించారు. తరువాత ప్లాంట్‌లో అగరబత్తులు తయారుచేసే యంత్రాల పనితీరును పరిశీలించారు.

## తనయుడిని కడతేర్చిన తండ్రి

నెల్లూరుసెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్) నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కుడితిపాళెంలో రౌడీ షీటర్ అశోక్ దారుణ హత్యకు గురయ్యాడు. కుమారుడి ఆగడాలను భరించలేక తండ్రే హతమార్చాడు. గ్రామంలో అరాచకాలకు పాల్పడుతున్న అశోక్.. మద్యం మత్తులో నిత్యం తండ్రితో గొడవ పడేవాడు. తీరు మార్చుకోమని చెప్పిన తండ్రిపై నిన్న రాత్రి దాడి చేయడంతో.. విసిగిపోయిన తండ్రి పెంచలయ్య.. మమకారాన్ని చంపుకొని కర్రతో కసిగా తలపై కొట్టి.. కుమారుడిని హతమార్చాడు. హత్యకు ఉపయోగించిన కర్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## లోకో కు సమస్యల వెల్లువ

విజయవాడ, సెప్టెంబర్ 13,(న్యూస్ పల్స్)రైల్వే వ్యవస్థలో అత్యంత కీలకమైన లోకో పైలెట్లు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. సిసి కెమెరా పుటేజీలు పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైలు ఏదైనా ప్రమాదానికి గురైనా, సాంకేతిక సమస్యలు ఎదురైనా, పైలెట్ తప్పిదం చేసినా, సంఘ విద్రోహ శక్తులు క్యాబిన్‌లోకి చొరబడ్డా సులభంగా గుర్తించేందుకు క్యాబిన్‌లో రెండు, రూఫ్‌కు ఇరువైపులా మరో రెండు సిసి కెమెరాలను రైల్వేశాఖ ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితుల్లో మానిటరింగ్ కోసం సాధారణంగా ఈ వీడియో ఫుటేజీలు ఉపయోగించు కుంటారు. ఇందుకు భిన్నంగా లోకో పైలెట్లు సిగ్నల్ లేని సమయంలో టిఫిన్ చేసినా, కాలకృత్యాలు తీర్చుకునేందుకు కిందకు దిగినా, స్టీరింగ్ నుంచి పక్కకు వచ్చిన సమయంల్లో ఒకటి రెండు నిమిషాల వ్యవధి ఫుటేజీలను పరిశీలించి నోటీసులు ఇవ్వడంతోపాటు, ఇంక్రిమెంట్లు కట్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని లోకో పైలెట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ రైల్వే డివిజన్‌లో సుమారు 2,500 మందికి పైగా లోకో పైలెట్లు, షంటర్స్ విధులు నిర్వహిస్తున్నారు. గూడ్స్ రైల్ లోకో పైలెట్ల పరిస్థితి మరో రకంగా ఉంది. గూడ్స్ రైలు బయలుదేరిన చోట నుంచి గమ్యస్థానం చేరే వరకు అసిస్టెంట్ డ్రైవర్ ఉన్నప్పటికీ ఒక పైలెట్ మాత్రమే డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. దీంతో 16 నుంచి 18 గంటలు నిలబడే విధులు నిర్వహించాల్సిన పరిస్థితులున్నాయి. సుదీర్ఘ ప్రయాణంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్యాబిన్‌లో టాయిలెట్లు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఏళ్ల తరబడి కార్యరూపం దాల్చలేదని ఆవేదన చెందుతున్నారు. ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌లకు 22 గంటల వరకు కూడా సిగ్నల్ రాక నిలిచిపోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని, తమ వీక్లీ ఆఫ్‌లు (పీరియాడిక్ రెస్ట్) విధుల్లోనే ముగిసిపోతున్నాయని చెబుతున్నారు. ప్రతి రైల్వే ఉద్యోగికి ఏడాదికి లీవ్ ఆన్ హెల్ప్ ప్రావిజన్ (ఎల్ఏపి)తోపాటు సాధారణ సెలవులన్నీ కలిపి 60 రోజులు ఉపయోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ పరిస్థితి గూడ్స్ రైలు నడిపే లోకో పైలెట్లకు లేదని వారు పేర్కొంటున్నారు. సిసి కెమెరాల వల్ల డ్రైవింగ్ చేసే సమయంలో నిలబడే టిఫిన్ చేయాల్సి వస్తోందని, గూడ్స్ పైలెట్స్ క్యాబిన్ దిగి యూరినల్స్‌కు వెళ్లాలన్నా ఏ సమయంలో సిగల్ వస్తుందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఊరి గొడవగా మారిన ప్రేమ పెళ్లి

నెల్లూరు సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)ఇద్దరు లవర్స్ చేసుకున్న పెళ్లి చిలికి చిలికి ఊరి గొడవగా మారింది. డ్రాప్ లు, దౌర్జన్యాలు, ఘర్షణలు, కుల పెద్దల పంచాయితీల వరకు వెళ్లింది. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో అప్పుడే పెళ్లి చేసుకున్న యువ జంటను స్థానికంగా ఉన్న దేవాలయం లోపల పెట్టి తాళం వేసిన ఘటన ఇది. శ్రావణ్ అనే అబ్బాయి సాయి అనే అమ్మాయి పది రోజుల కిందట వివాహం చేసుకొని తిరిగి తన స్వగ్రామం కు తిరిగి వచ్చారు. ఈ ప్రేమ వివాహం ఇరువర్గాల తల్లి తండ్రులకు నచ్చలేదు. పెద్దల జోక్యంతో పెళ్ళికొడుకు పెళ్ళికూతురును ఎవరి ఇంటికి వాళ్ళను పంపించి వేశారు. అయినా లవర్స్ వెనక్కు తగ్గలేదు. పల్లిపాళెం గ్రామంలోని స్థానిక దేవాలయంలో ఆ ఇద్దరు వివాహం చేసుకుంటుండగా పెళ్లి కూతురు తండ్రి అక్కడికి చేరుకొని పెళ్లి ఆపి అమ్మాయిని తీసుకుని వెళ్లే ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వెంటనే స్పందించిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్. ఇతర తో పెద్దల చొరవతో ఇరువర్గాల తల్లిదండ్రులకు నచ్చ చెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు. నవ దంపతులను స్థానిక దేవాలయంలోని ఇరువర్గాల తల్లిదండ్రులు వదిలి వెళ్లిపోయారు.

## కోర్టులతో చెప్పించుకోకూడదు

విశాఖపట్నం సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్) శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని అనువంశిక ధర్మకర్త చైర్ పర్సన్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో అయన గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం చేశారు.స్వామివారి ప్రసాదం అందజేశారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ నన్ను జైలుకు పంపిస్తా జైలు పంపిస్తానని ప్రభుత్వం లో ఉన్న ముద్దుబిడ్డ లే చెపుతున్నారు. మహాత్మాగాంధీ జైలుకెళ్లాడు జగన్ మోహన్ రెడ్డి కూడా జైలుకు వెళ్ళాడు ఒకరు మంచి కోసం వెళ్తే ఒకరు చెడు కోసం వెళ్లారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు అన్ని మతాలు సమానంగా చూడాలన్నారు. పదే పదే కోర్టులతో చెప్పించు కోకూడదున్నారు. రామతీర్థ లలో కెమెరాలు పెట్టలేదని చైర్మన్ పదవిని తొలగించారు. మూడు దేవాలయాలు నుండి నన్ను చైర్మన్ పదవి నుంచి తొలగించారు ఇప్పుడు కొత్తగా జీవో కాఫీలు నెట్ లో పెట్టడం మానేశారు. వాహన మిత్ర పథకం మంచిదే కానీ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులు మళ్లించడం మంచిది కాదన్నారు

## భారీగా గంజాయి పట్టివేత

ఏలూరు సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశ్రం జంక్షన్ వద్ద సోమవారం గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి సుమారు 50లక్షల విలువ చేసే 800ల కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు . సాధారణ తనిఖీలలో భాగంగా ఆశ్రం ఆసుపత్రి సమీపంలోని జంక్షన్ వద్ద రూరల్ సిఐ అనసూయ శ్రీనివాస్ , ఎస్ఐ చావా సురేష్ లు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ లారీని తనిఖీ చేయగా పెద్ద మొత్తంలో గంజాయిని గుర్తించారు . నర్సీపట్నం నుంచి కర్ణాటక రాష్ట్రం కోలార్ తరలిస్తున్న సుమారు 50లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు . గంజాయి తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నాం అని వెల్లడించారు .

## తుగ్లక్ లా మాట్లాడుతున్న అయ్యన్న

నర్సీపట్నం సెప్టెంబర్ 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తుగ్లక్ గా మాట్లాడుతూ మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ డిమాండ్ చేశారు .నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో అధికంగా ఆస్తి రేట్లు పెంచింది మీరా మా పై నిందలు వేసే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. గత రెండు రోజుల నుంచి ఒకపక్క అయ్యన్న మరొక పక్క నర్సీపట్నం ఎమ్మెల్యే వీడియోలు వదులుతూ ఒకరిపై ఒకరు విమర్శలు కురిపి స్తున్నారు ఈ విషయం పై భవిష్యత్తులో ఇరువురు ఏ విధంగా ముందుకు వెళ్తుంరో పాఠకుల మరికొద్ది రోజులు ఎదురుచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ఉపసంహరించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ డిమాండ్
### ఎమ్మిగనూరు విద్యుత్ శాఖ ఏ డి కార్యాలయం ముందు నిరసన

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 13, ( విభారె) పెంచిన విద్యుత్ చార్జీలకు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి కె లక్ష్మీనారాయణ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు పెద్దారెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఖాసిం వలి ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఏడి కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది,అనంతరం ఏ. ఏ. ఓ సోమశేఖర్ గారికి వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్బంగ వీరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం పూర్తి అప్పుల ఊబిలో కూరుకుపోయి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రజలపై చిత్రవిచిత్రమైన పేర్లతో పన్నుల భారం వేయడమే కాకుండా నేడు విద్యుత్ ఛార్జీలు'ట్రూ అప్ 'పేరుతో ప్రజల పై మరింత భారం వేయడం సరి అయిన పద్దతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎనిమిది నెలల లో 3669 కోట్లు లక్ష్యంగా రాష్ట్ర ప్రజల నుండి కరెంటు బిల్లుల రూపంలో వసూలు చేయడం రాష్ట్రంలో తొలిసారి అని ఆవేదన వ్యక్తం చేశారు, కరెంటు వినియోగదారులపై ట్రూ అప్ ద్వారా కరెంట్ చార్జీలు పెంచి వసూలు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు,,ప్రదానంగా కేంద్రము ఈ మధ్య కాలంలో ప్రవేశ పెట్టిన విద్యుత్ సవరణ ముసాయిదా బిల్లు ఆధారంగా ఇవన్నీ జరుగుతున్నాయని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కూడా ప్రవేట్ పరం చేసే విధంగా కుట్రపన్నుతోందని,,ఉచిత విద్యుత్, మరియు ఎస్సి,ఎస్టీ పేదలకు ఇచ్చే సబ్సిడీ ఎత్తి వేయాలని,దేశములో సమాఖ్య వ్యవస్థ కు భంగం కలిగే కుట్ర జరుగుతుంద ని ఆవేదన వ్యక్తం చేశారు ,కేంద్రం చేతిలో కీలు బొమ్మగా మారి కేంద్రం యొక్క కనుసన్నలలో నడుస్తూ రాష్ట్ర ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కర్నూల్ పార్లమెంటరీ అధ్యక్షుడు వీరేష్ యాదవ్, తయప్ప గురుస్వామి ,బందే నవాజ్, చాంద్ భాషా,కమయా, అసిఫ్, మురళి,చిన్న రంగస్వామి, శిక్షవలి, లచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు

# వచ్చే ఏడాది మే నాటికి బంగారు తాపడం పనులు పూర్తి

### టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి
### శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా బాలాలయ సంప్రోక్షణ

తిరుపతి, సెప్టెంబర్ 13, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో విమాన గోపురానికి రాగి రేకులపై బంగారు తాపడం పనులు వచ్చే ఏడాది మే నెల నాటికి పూర్తి చేస్తామని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. ఆలయంలో సెప్టెంబరు 9వ తేదీ నుండి జరుగుతున్న బాలాలయ కార్యక్రమాలు సోమవారం సంప్రోక్షణంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 1972వ సంవత్సరంలో ఆలయ విమాన గోపురం పునర్నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ గోపురానికి బంగారు తాపడం పనులు చేపట్టాలని 2018వ సంవత్సరంలో టిటిడి బోర్డు నిర్ణయించిందని చెప్పారు. రూ.32 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టామని, ఇందుకోసం 100 కిలోల బంగారం, 4300 కిలోల రాగి వినియోగిస్తున్నామని వివరించారు. ఈ పనులు పూర్తయ్యే వరకు భక్తులకు మూలమూర్తి దర్శనం యధావిధిగా ఉంటుందని, కైంకర్యాలన్నీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బాలాలయంలో నిర్వహిస్తారని తెలియజేశారు. అంతకుముందు ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, దివ్యప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. అనంతరం బాలాలయ సంప్రోక్షణం చేపట్టారు. మధ్యాహ్నం నిత్యకట్ల కైంకర్యం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, టిటిడి ఈవో డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి, అదనపు ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈఓ సదా భార్గవి, సివిఎస్ఓ గోపీనాథ్ జెట్టి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వర రావు, ఎఫ్ఏసిఏఓ బాలాజీ, విఎస్వో మనోహర్, ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో రాజేంద్రుడు, ఆలయ ప్రధానార్చకులు పి.శ్రీనివాస దీక్షితులు, ఆగమ సలహాదారు వేదాంతం విష్ణుభట్టాచార్యులు, ఎఈవో ఎం.రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలి

### సీపీఐ డిమాండ్

నంద్యాల సెప్టెంబర్ 13, ( విభారె) రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విధించిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం నాడు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సంజీవనగర్ గేట్ దగ్గర విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ షరీఫ్ భాష. ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఏ సురేష్ . తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 3669 కోట్ల రూపాయలు పెను భారం మోపింది కరోనా విపత్తు పరిస్థితులలో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని తెలిపారు . ఒక పక్క కేంద్ర ప్రభుత్వం మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భార్యలపై భారాలు మోపుతున్నారని అన్నారు. సామాన్య మధ్యతరగతి. పేద ప్రజలకు గత నెలలో గృహాలకు విద్యుత్తు వినియోగం 600 రూపాయలు వస్తే ఈ నెలలో 1200 ల రూపాయలు రావడం జరిగిందన్నారు. ఈ రకంగా బిల్లులు వస్తుంటే వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యావసర సరుకుల ధరలు తో ప్రజలు బెంబేలెత్తుతున్నారని అన్నారు. ఇప్పుడు విద్యుత్ బిల్లులు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకుడు కరీముల్లా కలాం. లక్ష్మయ్య గౌడ్. మద్దిలేటి. రామ్ తుల్లా. నబిషా. రంగయ్య. రమణ. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లంబోదరులు నిమజ్జనం

కౌతాళం సెప్టెంబర్ 13, ( విభారె) మండల లో గ్రామ ప్రజలు అందరికి సెలవు అని నన్ను ఎంతో ఆదరించి అభిమానించి నాకు రంగుల హంగులతో విద్యుత్ దీపాలతో మంటపాలను అలంకరించి ప్రభుత్వం వద్దు ,వద్దు అన్న మీరూ ధర్నాలు రాస్తారోకోలు చేసి మీ అభిమానం ముందు ప్రభుత్వం తలవంచి నన్ను మీ గ్రామాల ముందు తీసుకొని వెళ్లి మంటపంలో కూర్చొని పెట్టి దుప దీప నైవేద్యాలు తో ప్రత్యేక పూజలు నిర్వహించి నా ముందర భక్తి శ్రద్ధలతో భజనలు, సినిమాపాటలు, భక్తి పాటలు డిజె పలురకలైన నృత్య సంగీత పాటలు డ్యాన్స్ లు చేసి నన్ను అలరించిన ఎలా పొగడగలను మీ గ్రామ లాన్ని సుఖ సంతోషాలు తోపాడిపంటలతో ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని వర్థిల్లమని కోరుచున్నాను.ఆదివారం లంబోదర రుల నిమజ్జనం సందర్భంగా మండల నాయకులు వైసీపీనాయకులు దేశాయి కృష్ణ తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ప్రత్యేక పూజలు చేసి అది దేవుళ్ళని మొక్కులు తీర్చుకున్నారు. విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు మారుతిమోహన్ అధ్యక్షత న ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం కు గణపతి దేవుళ్లను ప్రారంభించారు.దర్గా నుంచి ప్రారంభం అయి బిస్మిల్లా సర్కిల్,పాత బస్టాండ్, బుడ్డప్ప సర్కిల్ నుంచిబారి ఊరేగింపు తో కదిలిన లంబోదరులు వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భారీగా ఊరేగింపు గా బయలుదేరి రాత్రి కేసి కెనాల్ లోగణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. కేసి కెనాల్ దగ్గర భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా వారికి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం దేశాయ్ ఆధ్వర్యంలో సర్పంచ్ పాలదినకర్ ప్రసాదాలు అందజేశారు. అందరికి శుభం కలగాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ,సిఐ మరియు పోలీసు సిబ్బంది భారీగా ఏర్పాట్లు చేశారు.

# టీడీపీ కార్పోరేటర్ హత్యకు కుట్ర

### కుట్రను భగ్నం చేసిన పోలీసులు

గుంటూరు సెప్టెంబర్ 13,టీడీపీ కార్పోరేటర్ యల్లావుల అశోక్ యాదవ్ హత్యకు పన్నిన కుట్రను పోలీసులు భగ్నం చేసారు. ఆశోక్ యాదవ్ హత్యకుట్రను నిఘా వర్గాల ద్వారా తెలుసుకున్న పోలీసులు ఆట కట్టించారు. అశోకు ను మట్టుబెట్టేందుకు కన్నెగంటి బాలకృష్ణ పథకం పన్నినట్లు సమాచారం. గత ఎన్నికల్లో అశోక్ ను ఓడించేందుకు బాలకృష్ణ విశ్వ ప్రయత్నం చేశాడు. ఎస్పీ ఆదేశాల మేరకు బాలకృష్ణను పట్టాభిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, బాలకృష్ణను కాపాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో రౌడీ షీటర్ బసవల వాసు హత్య కేసులో బాలకృష్ణపై ఆరోపణలు వచ్చాయి. రాజకీయ ఒత్తిళ్లతో బాలకృష్ణను కేసు నుంచి తప్పించారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే కాలవ రమణ హత్యకు బాలకృష్ణ పథకం పన్నగా పోలీసులు అతడిని తప్పించారు. మరో నలుగురిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఓ విద్యార్థినికి మత్తు మందు ఇచ్చి నగ్న చిత్రాలు వీడియోలు తీసిన కేసులో బాలకృష్ణపై ఆరోపణలు వున్నాయి.

# పెగాసస్‌పై మధ్యంతర ఉత్తర్వులు: సీజేఐ ఎన్వీ రమణ

న్యూఢిల్లీ: పెగాసస్ స్పైవేర్ అంశంపై మధ్యంతర ఉత్వర్తులు ఇస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. పెగాసస్ స్పైవేర్ అంశంపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ హిమాకోహ్లీలతో కూడిన ధర్మాసనం పెగాసస్‌పై విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్(ఎస్‌జీ) వాదనలు వినిపించారు. స్పైవేర్‌పై నిపుణుల కమిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సొలిసిటర్ జనరల్.. కోర్టుకు తెలిపారు. దేశ భద్రత అంశాలు చర్చించడం మంచిది కాదన్నదే కేంద్రం అభిప్రాయమని, ఈ అంశంపై స్వతంత్ర కమిటీ అన్నీ పరిశీలించి నివేదిస్తుందని ఎస్‌జీ చెప్పారు. ఈ సందర్భంగా సీజేఐ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. దేశ భద్రత, శాంతి భద్రతల అంశాల్లోకి తాము వెళ్లడం లేదని, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు వారి హక్కుల రక్షణకై దాఖలు చేసిన పిటిషన్లపై మాత్రమే విచారణ జరుపుతున్నామని తెలిపారు.ప్రభుత్వం ఏమైనా స్పైవేర్ నిఘాను ఉపయోగించిందా? అని సీజేఐ ఎన్వీ రమణ ప్రశ్నించారు. దీనికి సొలిసిటర్ జనరల్ సమాధానం ఇస్తూ.. స్పైవేర్ అంశంపై లోక్‌సభలో ఐటీ మంత్రి వివరణ ఇచ్చారని తెలిపారు. అయితే స్పైవేర్‌పై కమిటీని నియమించడం.. విచారణ చేయడం ఇక్కడ ప్రశ్న కాదని, పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేస్తే ప్రభుత్వ స్టాండ్ ఏంటో తెలుస్తుందని సీజేఐ



సూచించారు. కేంద్ర మాజీమంత్రి రవిశంకర్‌ప్రసాద్ 2019లో పెగాసస్‌పై చేసిన ప్రకటనను ఈ సందర్భంగా సీజేఐ ప్రస్తావించారు.కేంద్రానికి ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చామని, అయినా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసేందుకు సుముఖంగా లేనట్లు కనిపిస్తోందని సీజేఐ అభిప్రాయపడ్డారు. అయితే స్పైవేర్‌పై నిపుణుల కమిటీ వేసేందుకు సిద్ధంగా ఉన్నామని సొలిసిటర్ జనరల్ మరోసారి కోర్టుకు తెలియజేశారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ..అఫిడవిట్ దాఖలు చేస్తారనే గత విచారణలో సమయం ఇచ్చామని, కానీ మీరు మరోలా మాట్లాడుతున్నారని ఎస్‌జీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అఫిడవిట్ దాఖలు చేసేందుకు కేంద్రం సుముఖంగా లేనందున మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని సీజేఐ ఎన్వీరమణ పేర్కొన్నారు. ఈ కేసులో పిటిషనర్ల తరపున కపిల్ సిబల్, శ్యామ్ దివాన్, రాకేష్ ద్వివేది, దినేష్ ద్వివేది వాదనలు వినిపించారు.

# కోరుట్ల నియోజకవర్గంలో దళిత బంధు ప్రారంభించాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు


కోరుట్ల సెప్టెంబర్ 13 తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకాన్ని కోరుట్ల నియోజకవర్గంలోనూ ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు డిమాండ్ చేశారు.అట్టడుగు వర్గాలలో ఉన్న దళితుల సంక్షేమానికి దళిత బంధు ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. ఇటీవల హుజూరాబాద్ లో ప్రారంభించిన దళిత బంధు పథకాన్ని కోరుట్ల నియోజకవర్గంలోనూ ప్రారంభించాలి జువ్వాడి నర్సింగరావు అన్నారు. నియోజకవర్గంలో ఉన్న అర్హులైన దళితులను గుర్తించి రూ.10 లక్షల చొప్పున పంపిణీ చేయాలన్నారు. హుజరాబాద్ లో పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించిన దళిత బంధు పథకాన్ని కోరుట్ల నియోజకవర్గ పరిధిలో వెంటనే అమలు చేయాలని జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు.

# టీడీపీ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

అనంతపురం సెప్టెంబర్ 13, ( విభారె) పింఛన్ల తొలగింపును నిరసిస్తూ అనంతపురం జిల్లా ధర్మవరంలో తెదేపా చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డితో పాటు పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల కేంద్రాల నుంచి వస్తున్న తెదేపా నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. గాంధీ నగర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీని పోలీసులు అడ్డుకుంటున్నా.. తెదేపా కార్యకర్తలు ముందుకు కదిలారు. అనంతరం పింఛన్ల తొలగింపునకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

---

# 'సలార్' షూటింగ్ అప్డేట్.. 'కేజీయఫ్' తరహా ఇంటర్వెల్ బ్లాక్..?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం నటిస్తున్న పాన్ ఇండియా చిత్రాల్లో "సలార్" ఒకటి. ఈ యాక్షన్ ఎంటర్టైనర్ కి 'కేజీఎఫ్' దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. కరోనా సెకండ్ వేవ్ పరిస్థితుల తర్వాత ఇటీవలే ఓ షెడ్యూల్ షూటింగ్ జరిపారు. ఈ క్రమంలో 'ఆది పురుష్' షూటింగ్ కోసం ముంబై వెళ్ళిన ప్రభాస్.. ఆ షెడ్యూల్ పూర్తి చేసి శనివారం హైదరాబాద్ లో 'సలార్' టీమ్ తో జాయిన్ అయ్యారు.ఒక వారం పాటు రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగే ఈ షెడ్యూల్ లో ఇంటర్వెల్ బ్లాక్ తో సహా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. 'కేజీయఫ్' తరహాలోనే 'సలార్' చిత్రంలో కూడా ఇంటర్వెల్ బ్లాక్ ను ప్రశాంత్ నీల్ భారీగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న నాలుగు విభిన్నమైన ప్రాజెక్ట్స్ లో 'సలార్' సినిమా మాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్. అందులో డార్లింగ్ ఫ్యాన్స్ అందరూ ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే విడుదలైన 'సలార్' ఫస్ట్ లుక్ భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. 'ది మోస్ట్ వైలెంట్ మెన్.. కాల్డ్ వన్ మెన్.. ది మోస్ట్ వైలెంట్' అంటూ ప్రభాస్ ను సరికొత్త అవతారంలో చూపించి ప్రశాంత్ నీల్ అందరిని సర్ప్రైజ్ చేసాడు. ఇందులో ప్రభాస్ ఓ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించబోతున్నారని హింట్ ఇచ్చారు. చాలా కాలం తర్వాత కంప్లీట్ మాస్ సినిమాలో నటిస్తున్న ప్రభాస్.. ఎలాంటి సంచనాలు సృష్టిస్తాడో చూడాలి.'సలార్' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. హోంబలే ఫిలింస్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. 'కేజీయఫ్' చిత్రానికి వర్క్ చేసిన టెక్నికల్ టీమ్ అంతా ఈ చిత్రానికి పని చేస్తున్నారు. 2022 ఏప్రిల్ 14న ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ఇది వరకు ప్రకటించారు. అయితే అదే బ్యానర్ లో తెరకెక్కిన 'కేజీయఫ్ 2' సినిమాని ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు మ్ దీనిని బట్టి చూస్తే 'సలార్' విడుదల వాయిదా పడుతుందని అర్థం అవుతోంది.

# 'మన్మథుడు 2' దర్శకుడితో రష్మిక..?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న కన్నడ బ్యూటీ రష్మిక మందన్నా.. వరుస సినిమాలతో బిజీగా గడుపుతోంది. ఓవైపు స్టార్ హీరోల సరసన నటిస్తూనే మరోవైపు కుర్ర హీరోలతో ఆడిపాడుతోంది. ప్రస్తుతం తెలుగులో 'పుష్ప' వంటి పాన్ ఇండియా సినిమాతో పాటుగా 'ఆడవాళ్ళు మీకు జోహార్లు' అనే రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ క్రమంలో బాలీవుడ్ లో అడుగుపెట్టిన రష్మిక.. 'మిషన్ మజ్ను' 'గుడ్ బై' సినిమాలు చేస్తోంది. ఈ నాలుగు చిత్రకు సెట్స్ మీద ఉండగానే ఇప్పుడు మరో తెలుగు ప్రాజెక్ట్ కు సైన్ చేసిందని.. అది కూడా ఓ ఫ్లాప్ డైరెక్టర్ తో సినిమా అని వార్తలు వస్తున్నాయి.'అందాల రాక్షసి' 'టైగర్' 'అలా ఎలా' వంటి సినిమాలతో నటుడిగా మెప్పించిన రాహుల్ రవీంద్రన్.. 'చిలసౌ' చిత్రంతో దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకున్నారు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించి.. డైరెక్టర్ గా రాహుల్ కు ఫస్ట్ సక్సెస్ అందించింది. దీంతో రెండో సినిమాకే ఏకంగా సీనియర్ స్టార్ హీరో నాగార్జునతో వర్క్ చేసే అవకాశం దక్కించుకున్నాడు. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన 'మన్మథుడు 2' సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో విమర్శలపాలైన రాహుల్ రవీంద్రన్..ఛాన్స్ వస్తే ఈసారి సత్తా చాటాలని గట్టిగా ట్రై చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో సినిమా చేసే అవకాశం దక్కించుకున్నాడు.రాహుల్ రవీంద్రన్ తో ఓ సినిమా చేయనున్నట్టు గీతా ఆర్ట్స్2 ప్రొడ్యూసర్ బన్నీ వాసు ఓ ఇంటర్వ్యూలో ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే ఇదొక లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ అని టాక్ నడుస్తోంది. రాహుల్ చెప్పిన పాయింట్ మెచ్చిన గీతా ఆర్ట్స్.. దర్శకుడు అడిగిన స్టార్ క్యాస్టింగ్ ని ఇవ్వడానికి రెడీ అయ్యారట. ఈ నేపథ్యంలో కీలకమైన హీరోయిన్ పాత్ర కోసం రష్మిక మందన్నా అయితే బాగుంటుందని.. ఆమెను సంప్రదించారట. పెద్ద బ్యానర్.. అందులోనూ కథ నచ్చడటంతో రష్మిక కూడా ఈ ప్రాజెక్ట్ లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. త్వరలోనే ఈ సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

# 'నేనే నా?' ట్రైలర్ అప్డేట్: మిస్టరీని ఛేదించడానికి రెడీ అయిన రెజీనా..!

'ఎవరు' సినిమా తర్వాత టాలీవుడ్ కు దూరంగా ఉన్న హీరోయిన్ రెజీనా కసాండ్రా.. ఈ ఏడాది 'చక్ర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ క్రమంలో ఇప్పుడు "నేనే నా?" అనే మిస్టరీ థ్రిల్లర్ సినిమాతో వస్తోంది. 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్ రాజ్ ఈ ద్విభాషా చిత్రానికి దర్శకత్వం వహించారు. తమిళ్ లో ఈ చిత్రాన్ని 'సూర్పనగై' అనే పేరుతో రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ – ఇతర ప్రచార చిత్రాలు మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో ట్రైలర్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు."నేనే నా?" ట్రైలర్ ను సెప్టెంబర్ 14 మంగళవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇందులో పురావస్తు శాస్త్రవేత్త పాత్రలో రెజీనా కనిపించనున్నారు. తాజాగా వదిలిన పోస్టర్ లో రెజీనా ఓ టేబుల్ పై కూర్చొని ఉండగా.. ఆమె చుట్టూ అస్థిపంజరాలు – పరిశోధన పరికరాలు పుస్తకాలు ఉన్నాయి. మిస్టరీ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రెజీనా ఏం పరిశోధిస్తారనేది తెలియాలంటే మంగళవారం ట్రైలర్ వచ్చే వరకు ఆగాల్సిందే."నేనే నా?" చిత్రాన్ని యాపిల్ ట్రీ బ్యానర్ పై రాజశేఖర్ వర్మ నిర్మిస్తున్నారు. ఇందులో రెజీనా తో పాటుగా వెన్నెల కిషోర్ – అక్షర గౌడ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం సమకూరుస్తున్నారు. గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. సాబు జోషెఫ్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.




# రిటైర్మెంట్ ప్రకటించిన క్రికెటర్

జింబాబ్వే మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బ్రెండన్ టేలర్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఐర్లాండ్‌తో నేడు(సెప్టెంబరు 13) జరిగే మూడో వన్డే తన చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్ అని పేర్కొన్నాడు. 17 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని, అరంగేట్రం చేసిన నాటి నుంచి జట్టును మెరుగైన స్థితిలో ఉంచేందుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నాడు. బరువెక్కిన హృదయంతో ఈ ప్రకటన చేస్తున్నానంటూ ట్విటర్ వేదికగా టేలర్ ఓ భావోద్వేగ నోట్ షేర్ చేశాడు. తన ఎదుగుదలకు తోడ్పడిన జింబాబ్వే క్రికెట్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు, అభిమానులు, సహచర ఆటగాళ్లు, తన కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపాడు.బ్రెండన్ టేలర్ 2004లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటి వరకు మొత్తంగా 34 టెస్టులాడిన అతడు... 2320 పరుగులు చేశాడు. ఇందులో ఆరు సెంచరీలు ఉన్నాయి. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్ విషయానికొస్తే... 45 టీ20 మ్యాచ్‌లు ఆడిన టేలర్.. 118.22 స్ట్రైక్‌రేటుతో 934 పరుగులు సాధించాడు. ఇందులో ఆరు అర్ధ శతకాలు ఉన్నాయి. ఇక తనెంతగానో ఇష్టపడే వన్డే క్రికెట్‌లో 204 మ్యాచ్‌లు ఆడి.. 6677 పరుగులతో సత్తా చాటిన టేలర్.. జింబాబ్వే తరఫున వన్డేల్లో అత్యధిక సెంచరీలు(11) చేసిన ఆటగాడిగా తన పేరు లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఐర్లాండ్ పర్యటనలో భాగంగా మూడో వన్డే ఆడిన అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి అతడు నిష్క్రమించనున్నాడు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190